ఈనాడు
పల్నాడు
ఆదివారం అక్టోబరు 6, 2024



పిడుగురాళ్లలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. శనివారం కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలోనూ స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. పట్టణంలోని మహాలక్ష్మమ్మ ఆలయం వద్ద కుంకుమ పూజల్లో మహిళలు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పిడుగురాళ్ల



8న నరసరావుపేటలో జాబ్‌మేళా

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్ ఆధ్వర్యంలో 8న నరసరావుపేటలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని స్కిల్‌హబ్, న్యాక్ శిక్షణ కేంద్రంలో ఇది ఉంటుందన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న 18- 40 వయసు ఉన్న నిరుద్యోగులను అనుమతిస్తామన్నారు. ఐదు సంస్థల ప్రతినిధులు హాజరై ఎంపికలు చేపడతారన్నారు. ఆసక్తి ఉన్న వారు ముందుగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. https://naipunyam.ap.gov.in/ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9160200652, 7702921219 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

అక్షరంతో ఏమార్చి..
అన్నదాతను దోచేసి..

ప్రముఖ కంపెనీల ముందుల పేర్లతో బయో ఉత్పత్తులు

వినుకొండ నుంచి విస్తరిస్తున్న విక్రయాలు

ఈనాడు-నరసరావుపేట

పంటలకు సోకే పురుగులు, తెగుళ్ల నివారణకు మార్కెట్‌లో ప్రముఖ కంపెనీల మందుల పేర్లకు ఒక అక్షరం మార్చి అదే పేరుతో బయో ఉత్పత్తులను రైతులకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. రైతులకు బాగా పరిచయమైన మందుల పేర్లలో ఒక అక్షరం మాత్రమే మార్చి అదే రసాయనం అని నమ్మించి విక్రయిస్తున్నారు. ఈ ఉత్పత్తులకు బయో తయారీదారులు అనుమతులు తీసుకోకుండానే మార్కెట్‌లోకి సరఫరా చేస్తున్నారు. అనుమతులు లేనందున అందులో ఏ మిశ్రమం వాడుతున్నారో కూడా తెలియని పరిస్థితి. వీటన్నింటికి పల్నాడు జిల్లాలోని వినుకొండ కేంద్రంగా ఉన్న బయో కంపెనీ నిలయంగా మారింది. కర్నూలు, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో ముందస్తు మిరప సాగు చేస్తారు. రసాయనాల వాడకం కూడా అక్కడే తొలుత మొదలవుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని వినుకొండ మండలంలో ఉన్న బయో కంపెనీ అక్రమాలకు తెరలేపింది. బహిరంగ మార్కెట్‌లో రూ.2 వేల వరకు ధర ఉన్న మందును బయోల రూపంలో రూ.900 ధరకి విక్రయిస్తుండటంతో రైతులు కొనుగోలుకు మొగ్గుచూపుతున్నారు. దీనిని అవకాశంగా తీసుకున్న కంపెనీ విస్తృతంగా తయారుచేసి విక్రయాలు విస్తరించింది.



పురుగుమందుల మార్కెట్‌లో రెండు ప్రముఖ కంపెనీలకు చెందిన ఉత్పత్తులు మిరపలో నల్లతామర పురుగు నివారణకు విరివిగా వాడుతున్నారు. ఎకరాకు పిచికారీ మోతాదు 34 మిల్లీ మీటర్లు డబ్బా రూ.1650 కాగా, మరో కంపెనీ మందు ఎకరా పిచికారీ మోతాదు 160 ఎంఎల్ రూ.1850కు విక్రయిస్తున్నారు. ఈ ధరలో సగానికే అమ్మజూపుతూ బయో ఉత్పత్తిదారులు రైతులను నమ్మించి బురిడీ కొట్టిస్తున్నారు. ఈ కంపెనీలకు సంబంధించి ఒక డబ్బా రూ.900, మరో రకం డబ్బా రూ.720కు రైతులకు అమ్ముతున్నారు.

అనుమతులు లేకుండా తయారీ..

వినుకొండ కేంద్రంగా ఉన్న బయో కంపెనీకి ఈ పేరుతో ఉత్పత్తులు తయారుచేయడానికి అనుమతి లేదు. కొన్ని ఉత్పత్తులకు ప్రభుత్వం నుంచి జీ1, జీ2 అనుమతులు తీసుకుని వాటి మాటున ఆ పేరుతో తయారుచేసి విక్రయిస్తున్నారు. రైతులు కోరుకున్న మందులు తక్కువ ధరకే బయోల్లో వస్తున్నాయని వ్యాపారులు చెప్పి రైతులను ఆకట్టుకుంటున్నారు. మిర్చి పైరుకు ఏ మందు పని చేస్తుందో, ఏదీ పని చేయలేదో కచ్చితంగా గుర్తించలేని పరిస్థితి. దీనిని ఆసరాగా చేసుకున్న వినుకొండకు చెందిన బయో కంపెనీ సొమ్ము చేసుకుంటోంది. మొక్కల పెరుగుదల, పూత, కాపు రావడానికి మాత్రమే జీవ ఉత్పత్తులు పని చేస్తాయి. పురుగు, తెగుళ్లను సంహరిస్తుందని నమ్మించి అంటగట్టడం కూడా నేరం. అనుమతి లేకపోవడం మరో నేరం.

బహిరంగంగానే అమ్మకాలు

పల్నాడు జిల్లాలో అనుమతి లేకుండా రైతులు ఎక్కువగా ఉపయోగించే మందుల పేర్లతో బయో ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. అనుమతి లేకపోయినా బహిరంగంగా దుకాణంలో పెట్టి బిల్లులు వేసి మరీ రైతులకు విక్రయిస్తున్నారు. వినుకొండ పట్టణంలోని వెన్నుపూస కాలనీలో ఓ పురుగుమందుల దుకాణంలో రైతు కొనుగోలు చేయగా సదరు పేర్లను బిల్లులో ప్రస్తావించి ధరలు వేసి రైతుకు బిల్లు ఇవ్వడం గమనార్హం. అత్యంత తక్కువ ఖర్చుతో తయారుచేసిన బయోలకు పేర్లు పెట్టి రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ధర కూడా రూ.900 పెట్టడంతో వ్యాపారులకు బాగా లాభసాటిగా ఉంటోంది. పురుగుమందులు విక్రయిస్తే వచ్చే లాభం కంటే బయోలు విక్రయిస్తే పెద్దమొత్తంలో లాభం రావడంతో డీలర్లు కూడా ఈ మందులను విక్రయిస్తున్నారు. బహిరంగంగా పురుగుమందుల దుకాణాల్లోనే అనుమతి లేని బయోలు విక్రయిస్తున్న వ్యవసాయశాఖ చోద్యం చూస్తోంది. పల్నాడు జిల్లాలో వ్యవసాయశాఖలో పనిచేసే అధికారి ఒకరు అక్రమార్కులతో చేతులు కలిపి సొమ్ము చేసుకుంటుండటంతో అనుమతి లేని ఉత్పత్తులు విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అనుమతి లేని బయోలకు అడ్డుకట్ట వేసి రైతులను దోపిడీకి గురికాకుండా చూడటంతోపాటు పర్యావరణానికి విఘాతం కలగకుండా కాపాడాల్సి ఉంది.

నిల్వలు, తూకాల్లో తేడా వస్తే చర్యలు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రేషన్ దుకాణాలు, ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద నిల్వలు, తూకాల్లో తేడా వస్తే చట్ట పరంగా చర్యలు కఠినంగా ఉంటాయని నరసరావుపేట ఆర్డీవో కె.మధులత హెచ్చరించారు. చిలకలూరిపేట తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్‌తో కలిసి కొత్త మార్కెట్ యార్డులోని ఎం.ఎల్.ఎస్. పాయింట్, రేషన్ పంపిణీ వాహనాన్ని పరిశీలించారు. నిల్వల రిజిస్టర్లను తనిఖీ చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో పట్టణంతో పాటు మూడు మండలాల్లో 84,500 రేషన్ కార్డులు, 169 దుకాణాలు ఉన్నాయని, వాటికి సంబంధించి ప్రతి నెల 1170 మెట్రిక్ టన్నుల బియ్యం, 70 టన్నుల కందిపప్పు, 42 టన్నుల పంచదార పంపిణీ చేస్తున్నట్లు ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇన్‌ఛార్జి సుందర రావు ఆర్డీవోకు వివరించారు. ఈ నెల 70 శాతం కందిపప్పు మాత్రమే వచ్చిందని, పంచదార ప్రతికార్డుకు అర కిలో ఇస్తున్నామన్నారు. గతంలో సీజ్ చేసిన బియ్యం 121 టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఆర్డీవో మాట్లాడుతూ నిరంతరం తనిఖీలు ఉంటాయని, తేడా వస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.



ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద స్టాక్ రిజిస్టర్ తహసీల్దార్ హుస్సేన్‌తో కలిసి పరిశీలిస్తున్న ఆర్డీవో మధులత

కూటమి ప్రభుత్వం గెలుపుతో రాష్ట్రాభివృద్ధి

సాతులూరు (నాదెండ్ల), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి లేదని, కూటమి గెలుపుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కష్టపడి అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. నాదెండ్ల మండలం సాతులూరులో రూ.1.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ తిరుమల లడ్డూ ప్రసాదం వివాదంలో సర్వోన్నత న్యాయస్థానం స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించిందని, అయితే జగన్ గ్యాంగ్ దర్యాప్తు వారికే అప్పగించాలని నీలి మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవల ప్రమాదానికి గురైన సొసైటీ సంఘం మాజీ అధ్యక్షుడు వక్కంటి పిచ్చయ్యను నేతలు పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచి ముసుకు శోభారాణి, తెదేపా నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, అయినవోలు రాధాకృష్ణమూర్తి, ఈదర సాంబయ్య, శ్రీనివాసరావు, శివయ్య, సుబ్బారావు, చెన్న కేశవులు, రెహమాన్, సైదా, కరీం పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరించిన ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రవికుమార్

క్షయవ్యాధిపై అవగాహన కల్పించాలి

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: క్షయను సరైన సమయంలో గుర్తించి చికిత్స అందిస్తే వ్యాధి నివారణ సులువని డీఎంహెచ్‌వో రవికుమార్ అన్నారు. మండల పరిధి జంగమహేశ్వరపురంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో శనివారం క్షయ, కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ కలుషిత నీటితో వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రతి గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ అధికారులు, హెల్త్ వర్కర్‌లు పాల్గొన్నారు.

పోటెత్తుతున్న దరఖాస్తులు

మద్యం దుకాణాలపై సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, వైద్యులు ఆసక్తి

సందేహాల నివృత్తికి కంట్రోల్ రూం ఏర్పాటు

ఈనాడు-నరసరావుపేట

మద్యం దుకాణాలు ప్రైవేటుగా ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో వాటిని దక్కించుకోవడానికి పోటీ నెలకొంది. ఇప్పటి వరకు ఈ రంగంలో లేని కొత్త వ్యక్తులు దరఖాస్తులు చేస్తున్నారు. వారిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, వైద్యులు, ఆడిటర్లు, గుత్తేదారులు ఉన్నారు. స్వయంగా కార్యాలయాలకు వచ్చి దరఖాస్తు చేయడం విషయమై సందేహాలు నివృత్తి చేసుకుంటున్నారని అధికారులు తెలిపారు. ఒక్కో షాపునకు ప్రస్తుతం దాఖలవుతున్న దరఖాస్తులను పరిశీలిస్తే అంచనాలు మించి వస్తాయని చెబుతున్నారు. ప్రధానంగా గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి, పొన్నూరు తదితర పట్టణాల్లో సగటున ఒక్కో షాపునకు 10కి పైగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని ఎక్సైజ్ వర్గాలు అంటున్నాయి. గతంలో ఎవరైతే మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు నడిపారో వారే దరఖాస్తులు చేసుకుంటారని భావించిన అధికారులకు తాజా పరిణామంతో ఆశ్చర్యపోతున్నారు.

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఎక్సైజ్ యంత్రాంగం సాధ్యమైనంత ఎక్కువ మందితో దరఖాస్తులు చేయించేలా అవగాహన కల్పిస్తున్నారు. దరఖాస్తు రుసుముల ద్వారా ప్రభుత్వానికి పెద్దఎత్తున ఆదాయం తెచ్చిపెట్టాలని అధికారులు యోచిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం నిర్దేశించిన బ్రాండ్లు మాత్రమే షాపుల్లో ఉండేవి. దీంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం బాగా వచ్చిపడేది. కానీ నూతన పాలసీలో అన్ని రకాల బ్రాండ్లు, తక్కువ ధరలకే లభ్యమయ్యేలా అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించింది. ఎవరైనా వచ్చి లాటరీలో షాపు దక్కించుకునేలా పారదర్శక విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈసారి దరఖాస్తు రుసుము రూ.2 లక్షలు పెట్టి దాన్ని నాన్ రిఫండబుల్ అమౌంట్‌గా పేర్కొంది. దీంతో ఎవరైతే సీరియస్‌గా వ్యాపారం చేయాలనుకుంటున్నారో వారు మాత్రమే పోటీ పడటం ఆపై వ్యాపార నిర్వహణ సామర్థ్యం ఉన్న వ్యక్తులు వస్తారని చెబుతున్నారు. గతంలో దరఖాస్తు రూ.10 వేలు ఉండేది. దీంతో ఎవరు పడితే వారు దరఖాస్తు చేసుకునేవారు. తీరా షాపు దకించుకున్నాక నిర్దేశిత లైసెన్సు ఫీజులో కట్టాల్సిన ఫీజులు కట్టకుండా మొహం చాటేసేవారు. తిరిగి వాటికి దరఖాస్తులు స్వీకరించాల్సి వచ్చేది. ప్రస్తుత పాలసీలో మాత్రం పట్టణ, రూరల్ ప్రాంతాల్లో వసూలు చేసే లైసెన్సు ఫీజు కూడా వేర్వేరుగా నిర్ధారించటంతో పాటు ఏ మండలంలో ఎన్ని షాపులకు పర్మిషన్లు ఇచ్చేది కూడా ముందుగానే వెల్లడించారు. దీంతో వ్యాపారులకు ఒక అవగాహన ఏర్పడింది. ప్రభుత్వం నిర్ణయించిన లైసెన్సు ఫీజు చెల్లించటానికి గతంలో మూడు వాయిదాలే ఉండేవి. ప్రస్తుతం దాన్ని ఆరు వాయిదాలకు పెంచారు. పాలసీలో ఇది వ్యాపారులకు అనుకూలమైన నిర్ణయమే.



జిల్లాల వారీగా దుకాణాల వివరాలు

జిల్లా	సంఖ్య
గుంటూరు	127
పల్నాడు	129
బాపట్ల	117

దివిస్ సహకారంతో భక్తులకు తాగునీరు

అమరావతి, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రమైన అమరేశ్వరాలయ భక్తులకు తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దివిస్ లేబోరేటరీస్ సహకారంతో ఆలయంలో భక్తులకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. రెండు ప్రదేశాల్లో జలప్రసాద కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. దివిస్ లేబోరేటరీస్ సంస్థ రూ.34 లక్షలతో వాటర్ ప్లాంట్ నిర్మాణాలు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా భక్తులకు తాగునీరు అందించనున్నారు. జిల్లాలో అమరేశ్వరాలయంతో పాటు కొటప్పకొండలోని త్రికోటేశ్వర దేవస్థానంలో రెండు జలప్రసాద కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు.




జలప్రసాద ఏర్పాటు పనులు పరిశీలిస్తున్న ఈవో గోపి, దివిస్ సంస్థ ప్రతినిధి

'2029 కల్లా న్యూయార్క్‌కు విమానం నడుపుతాం'

గన్నవరం, న్యూస్‌టుడే: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 2029 నాటికి అమెరికాలోని న్యూయార్క్ నగరానికి విమాన సర్వీసు నడిపేలా లక్ష్యంగా పెట్టుకున్నట్లు విమానాశ్రయం అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఎంపీ వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన సలహా కమిటీ సమావేశంలో ఆయన కమిటీ వైస్ ఛైర్మన్, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), కలెక్టర్ డీకే బాలాజీ, డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, ఎస్పీ గంగాధరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతికి ప్రముఖుల తాకిడి రోజురోజుకు మరింత పెరుగుతున్నందున వీలైనంత త్వరగా నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

మారని ఉపాధి పాఠాలు

ఈనాడు - అమరావతి



ఉద్యోగార్థులకు పాత కోర్సులు.. మూస శిక్షణ

సంస్థల అవసరాలను గుర్తించని వైనం

పంథా మారిస్తేనే ఉపాధికి బాటలు

ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉపాధి అవకాశాలెన్నో.. మానవ వనరుల లభ్యతా పుష్కలమే.. అయినా ఆయా సంస్థల అవసరాలు తీరడం లేదు.

మూస పద్ధతుల్లో ఇస్తున్న శిక్షణే ఇందుకు ప్రధాన కారణం. వ్యవసాయ, ఉద్యాన, వాణిజ్య పంటల ఆధారంగా అనేక చిన్న, మధ్యతరహా పరిశ్రమలతోపాటు రసాయనాలు, మెటల్, స్పిన్నింగ్, గ్రానైట్, సిమెంట్ పరిశ్రమలతో పాటు బ్రాండెడ్ దుకాణాలు, ఆతిథ్యం, పర్యాటకం, రవాణా, సేవారంగాల్లో ఎన్నో అవకాశాలున్నాయి. వీటికి తగ్గట్టుగా నైపుణ్యం ఉన్న యువత దొరకడం లేదు. వివిధ పరిశ్రమలు ఇతర రాష్ట్రాలు/ప్రాంతాలవారితో ఖాళీలను భర్తీ చేస్తున్నాయి. మరోవైపు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్నత విద్య పూర్తి చేసినవారు అర్హతకు తగ్గ అవకాశాలు దక్కక ఖాళీగా ఉంటున్నారు. స్కిల్‌హబ్‌లు, నైపుణ్య కళాశాలలు, నైపుణ్య కేంద్రాలు, ముఖ్యమంత్రి నైపుణ్యం కేంద్రాలు, సీమెన్స్ శిక్షణ కేంద్రాలు, సీడాప్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో శిక్షణ కేంద్రాలున్నా.. వీటి మధ్య సమన్వయం లేక ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. పైగా ఈ కేంద్రాలకు అవసరమైనస్థాయిలో యువత రావడం లేదు. వీరిలో ఆశలు, అంచనాలు ఎక్కువగా ఉండడం, ఆ మేరకు శిక్షణ, ఉపాధి కల్పించలేకపోవడమే అసలు సమస్య. సంస్థలు సైతం ఏళ్లు గడుస్తున్నా పాత కోర్సులనే కొనసాగిస్తుండడం, ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా మార్పులు చేయకపోవడం ప్రధాన లోపాలు. ఆయా రంగాలు, పరిశ్రమలతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తే సత్ఫలితాలు సాధించొచ్చు.

ఉపాధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలు: 13

చూపించిన ఖాళీలు: 4,260

ఎంపికైన అభ్యర్థులు: 629

ప్రస్తుతం జిల్లాలోని వివిధ అంశాల్లో శిక్షణ పొందుతున్న అభ్యర్థుల వివరాలు..

విభాగం	కేంద్రాలు	అభ్యర్థులు
స్కిల్‌హబ్	8	180
స్కిల్ కళాశాల	1	30
పీఎంవిశ్వకర్మ	8	157
స్కిల్ సెంటర్లు	22	473
సీఎం స్కిల్ కేంద్రాలు	10	445
సీమెన్స్ శిక్షణ	3	104
మొత్తం	52	1,389

లోపాలివే....

❖ గత ఆరు నెలలుగా సీడాప్ కింద లక్ష్యం నిర్దేశించకపోవడంతో శిక్షణ నిలిచిపోయింది.

❖ స్కిల్‌హబ్‌లో అంతా మూస పద్ధతే. పదో తరగతి, ఇంటరు చదివినవారికి డేటా ఎంట్రీ ఆపరేటర్, రిటైల్ దుకాణాల్లో పని చేయడానికి శిక్షణ ఇస్తున్నారు.

❖ ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా కంప్యూటర్‌లో ఆటోక్యాడ్, ఉన్నత నైపుణ్యాల శిక్షణనే యువత కోరుకుంటోంది.

❖ శిక్షకుల్లో చాలామందికి అవసరమైన నైపుణ్యాలు లేకపోవడం సమస్యగా మారింది. ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా కోర్సుల డిజైన్ లేదు.

❖ ఐటీఐలలో డీజిల్, ఆటోమొబైల్, ఫిట్టర్, ఎలక్ట్రికల్ వంటి కోర్సుల్లో శిక్షణ నాసిరకంగా ఉంటోంది. సరైన నైపుణ్యం లేకుండానే ధ్రువపత్రాలిచ్చేస్తుండడంతో 30 మంది బయటకొస్తే ముగ్గురు నలుగురికి మించి అవకాశాలు దక్కడం లేదు.

❖ ఉమ్మడి జిల్లాలో ఉన్న రసాయనాలు, సబ్బులు, దూది, కారం, సిమెంట్, గ్రానైట్, స్టీల్ పాత్రల తయారీ, ప్లాస్టిక్ సామగ్రి, విత్తన శుద్ధి, ప్యాకింగ్ తదితర రంగాల్లో ఏటా ఎంతమందికి అవకాశాలుంటాయి? వీరికి ఎలాంటి నైపుణ్యం అవసరమో శిక్షణ కేంద్రాలకు స్పష్టత లేదు.

❖ వేతనం, పనిచేసే ప్రాంతంపై యువత రాజీ పడడం లేదు.

❖ తక్కువ వేతనం, ఇతరత్రా ఇబ్బందులుండవన్న ఉద్దేశంతో పరిశ్రమవర్గాలవారు బయట ప్రాంతాలవారిని తెచ్చుకుంటున్నారు.

❖ అకౌంటింగ్, మేనేజ్‌మెంట్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, రవాణా రంగాల్లో చాలా తక్కువ సంస్థలు మాత్రమే స్థానికులకు అవకాశాలిస్తున్నాయి.

కోర్సులు ఇలా..

❖ డేటా ఎంట్రీ ఆపరేటర్, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, ఐటీ సేల్స్ టెలీకాలర్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, ఫీల్డ్ టెక్నీషియన్, అసిస్టెంట్ ప్లంబర్, ఫిట్టర్, ఏసీ మెకానిక్, సీసీటీవీ టెక్నీషియన్, అసిస్టెంట్ సర్వేయర్.

❖ దర్జీ, కార్పెంటర్, ఇటుకల తయారీ, గోల్డ్‌స్మిత్, దోబీ, బొమ్మల తయారీ, బార్బర్

❖ **అకడమిక్:** బేసిక్ పైథాన్ ప్రోగ్రామింగ్, అమెజాన్ వెబ్ సర్వీసెస్, ట్యాలీ, కమ్యూనికేషన్ స్కిల్స్, ఎంఎస్ ఆఫీస్, అర్థమెటిక్-రీజనింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్కిటెక్చర్, ఎలక్ట్రికల్.

EENADU Classifieds

AGRI BUSINESS

NURSERY

శ్రీ మణికంఠ నర్సరీ&ఆర్గానిక్స్
కనెక్టింగ్ హ్యూమానిటీ విత్ నేచర్
అమేజింగ్ & ఏపీసమ్ ప్లాంట్స్ & పాట్స్
గ్రాఫ్టెడ్ వెజిటబుల్ ప్లాంట్స్
దసరా&దీపావళి సందర్భంగా 10% డిస్కౌంట్
చావా చౌదరి ✆ 9494964459
మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేజ్-2, శిల్పారామం ప్రక్కన, గుంటూరు.

BUSINESS SERVICES

BUSINESS OFFER

బాపట్ల, గుంటూరు జిల్లా బార్డర్ మార్టూరుకు 5KM దూరంలో యద్దనపూడి మెయిన్‌రోడ్డు తార్‌రోడ్డు ఆనుకొని 1 ఎకరం విస్తీర్ణంలో చుట్టూ ప్రహరీతో D.Ed కాలేజీ నడపబడిన బిల్డింగు అన్ని వసతులతో కాలేజీలకు/ స్కూల్స్‌కు పనికి వచ్చు బిల్డింగు అమ్మబడును. 98483 71937.

WANTED

కావలెను: మండలాల వారీగా జనతా సూపర్ మార్కెట్స్ బ్రాంచీలు నడుపుటకు కనీస విద్యార్హత + ఆర్థిక స్తోమత+ తగిన వసతి కలిగిన, ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాలకు సంప్రదించండి: 9491415111, 8790797317.

FOR SALE

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్‌లోని రన్నింగ్‌లో ఉన్న రెస్టారెంట్ గుడ్ విల్‌తో సహా అమ్మకానికి కలదు. 92485 72229.

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. interested parties may contact us at vaishno.corporatecommunications@gmail.com

BUILDING CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 80961 13137, 96424 58892.

EDUCATION

TUITIONS

H&H Tuitions CBSE, ICSE, State Syllabus Maths & Other Subjects Tuitions Centre for 6 to 10th Classes. Online Tuitions also available. Gnt. 80191 67167.

COACHING CENTRES

లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2025 (AP&TS). అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర. శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్ 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801.

DISTANCE EDUCATION

ఓపెన్ 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA లకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర. శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801.

HOME NEEDS

MOSQUITO SCREENS

Fiber Glass Netlon Designer Mosquito Screens Flegent Colour Detachable Washable Free Estimation. Durga Prasad. ✆ 86340 02257, 98495 69111.

మెష్‌డోర్స్, విండోమెష్‌లు, కప్‌బోర్డ్స్, కర్టెన్స్, రాడ్స్, బ్లైండ్స్, UPVC Windows వాల్ పేపర్, బాత్‌రూమ్ PVC డోర్స్, సీలింగ్స్, గణేష్ - 99495 25123.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటి ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆ 90305 09880, 77021 27789.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888.

PROFESSIONAL SERVICES

VAASTU

పరిశోధన అనుభవము గల వాస్తుశాస్త్ర నిపుణులు గౌరు వాస్తు మునియ్య. పాత ఇల్లు వాస్తు మార్పులు చెప్పబడును. క్రొత్త ఇంటి ప్లానులు ఇవ్వబడును. 100% మీ ఇంటి నిర్మాణం అయ్యేంత వరకు అందుబాటులో ఉండగలను. 96409 64570.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

ఇల్లు కొనుక్కోవడానికి వెతుకుతున్నారా? అయితే సంప్రదించండి Junn's Agency మేము మీరు కోరుకున్న ఏరియాలో మీకు నచ్చిన ఇంటిని మీకున్న budget లో రెండు రోజుల్లో చూపిస్తాం. ✆: 97010 78858.

కావలి- వింజమూరు హైవేకి దగ్గరగా, వింజమూరు సమీపంలో DTCP పరిమితులు ప్రకారముగా ఓపెన్ ప్లాట్స్ డెవలప్‌మెంట్ మరియు మార్కెటింగ్ చేయుటకు అనుభవమున్న డెవలపర్స్ & మార్కెటింగ్ సంస్థలు సంప్ర: 97385 34567.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

FLAT FOR SALE

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ - గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయా కాలనీ నందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511, 99088 45111.

తాడేపల్లి / AIIMS దగ్గరలో 3BHK తేజాస్ రెసిడెన్సీ S.Ft 3,100/- Only. (Including Cupboards & Ceiling) Ready to Occupy. ✆ 82977 01800.

AMARAVATHI ROAD

ప్రీమియం 2BHK, 1024 Sft, తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ 15 ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి రెరా అప్రూవుడ్ ప్రాజెక్ట్ XXX సబ్బుల కంపెనీ వెనుక, గోరంట్ల ✆: 94935 85777.

అమరావతి రోడ్, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర గేటెడ్ కమ్యూనిటీలో అన్నివసతులతో కూడిన 2Bhk 1280, 3Bhk 1645 ఫ్లాట్స్ 5,300/- దసరా ఆఫర్. 90308 07472.

గుంటూరు, అమరావతి రోడ్డు నగరాలు, ప్రశాంతినగర్, శ్రీకర నిలయం నందు 2BHK, 1166 Sft, ఫుల్ ఫినిష్డ్, ఈస్ట్ వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ రెడీ టు ఆక్యుపై. 80192 77889.

A.T.AGRAHARAM

2BHK - 1226 sft & 3BHK - 1575 sft Deluxe premium new flats; ready to accupy @ SBI colony, near MNR convention Hall, A.T.Agraharam extn, Guntur. ✆ 98482 94559.

BRODIPET

2BED room flat 1200 sq.ft. E/F at Sarada Homes, 2/14 Brodipet Interior works finishing stage Cont: 94400 10110.

2BHK 1156 Sft కామన్ కార్ పార్కింగ్‌తో నార్త్ ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ 5th ఫ్లోర్ సాత్విక్ శాంతి విహార్ అపార్ట్‌మెంట్, బ్రాడీపేట 1/17-18 మధ్య రేటు: 45 లII 96424 44101: 98496 28582.

బ్రాడీపేట 6/19 Rainbow Rich Land సూపర్‌డీలక్స్ 1800 Sft. 3 BHK ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధంగా E/N కొద్ది ఫ్లాట్స్ కలవు. ✆ 9704139333, 9885700115.

GUJJANAGUNDLA

గుంటూరు, SVN కాలనీకి ఆనుకొని ఉన్న తారకరామానగర్ 9వ లైను మెయిన్‌రోడ్‌లో పాయింటీ హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 3000 Sft గల ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అమ్మబడును. 92469 68855.

SVN కాలనీ ఎక్స్టెన్షన్, తారకరామా నగర్ 2వ లైన్ SR Elite అపార్ట్మెంట్ నందు 4BHK (2890 Sft) వెస్ట్ ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలదు. 100% వాస్తు 94910 34747.

3BHK 1515 Sft. & 2BHK 1140 Sft. ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అమ్మకం. పద్మజ క్లాసిక్స్, రత్నగిరినగర్ 4th లైన్ పలకలూరురోడ్, గుంటూరు. ✆ 9848134628, 9246646625.

SVN కాలనీ 4వ లైను ఎక్స్టెన్షన్, ఉద్యోగ నగర్ 2వ లైను, 3BHK(2500 Sft) ఫ్లోర్ కి 1 ఫ్లాట్ చొప్పున కట్టిన అపార్ట్మెంట్ 4th ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ ప్రీమియం ఫ్లాట్ అమ్మబడును. 88016 28146.

MANGALAGIRI

VJA, మంగళగిరి, ఎత్తైన ప్రదేశము NRI హాస్పిటల్ వెనుక క్రిస్టల్ గార్డెన్స్ నందు గేటెడ్ కమ్యూనిటీ సౌకర్యంతో స్వీట్ వాటర్‌తో అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అమ్మబడును. కొనదలచిన వారు సంప్ర: ✆ 98480 82879.

NALLAPADU ROAD

గుంటూరు, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం రోడ్డు, సాయిబాబా గుడి దగ్గర, అపార్ట్మెంట్, 1st ఫ్లోర్, 3B/R, 1528 Sft, గృహప్రవేశానికి సిద్ధముగా ఉన్న, ఈస్ట్ ఫేస్ ఫ్లాట్ అమ్మబడును. # 94400 53007.

INNER RING ROAD

Royal Manor
గృహ ప్రవేశానికి సిద్ధంగా
3 BHK ఫ్లాట్స్ (1900 Sft.)
• క్లియర్ టైటిల్
• 100% వాస్తు
• లగ్జరీ ఎమినిటీస్
• బ్రాండెడ్ మెటీరియల్
• క్వాలిటీ కన్స్ట్రక్షన్
• మంచినీటి వసతి
వెంకటేశ్వర కాలనీ, 2వ లేన్, డెకాత్లన్ షోరూమ్ దగ్గర, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, గుంటూరు.
9398251099, 8639619323

గుంటూరు, ఇన్నర్ రింగ్ ఫేస్ - 2లో మెయిన్ రోడ్‌కి దగ్గరగ గేటెడ్ కమ్యూనిటీ నందు 2&3 బెడ్ రూమ్ అపార్ట్మెంట్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 91772 65959.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫేస్-1, YSR బొమ్మ దగ్గర మె॥రోడ్‌కు అతి దగ్గరలో 3&4 ఫ్లోర్స్ కలిపి డ్యూప్లెక్స్ ఫ్లాట్ 3000 sft, 4 బెడ్‌రూమ్స్ వెస్ట్ ఫేస్ ఫ్లాట్ అమ్మకము. ✆ 93941 13848.

TENALI

తెనాలి కొత్తపేట LIC ఆఫీసు ఎదురుగా తూర్పుఫేస్ 130 గ॥లో నూతనంగా నిర్మించిన G+4 నందు 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 90329 95995.

GENERAL

Ready to occupation full finished 2BHK flat's, Green park apartment, Nallapadu, 1230 sq.ft. All are E/F, Rera, SBI Approved, Cell: 97010 78858.

1 టైం ఇన్ గుంటూరు ఫార్మ్ హౌస్ ప్లాట్స్
సైట్: లాం నుండి దామరపల్లి రోడ్డు
• గేటెడ్ కమ్యూనిటీ
• 2 BHK ఫుల్ ఫినిష్ రెడీమేడ్ హౌస్
• 40 FT సిమెంట్ రోడ్లు, 2 కార్ పార్కింగ్
• ప్రతి ఫ్లాట్ కి గార్డెన్ మరియు కాంపౌండ్ వాల్
• ఫ్యామిలీ సిటౌట్స్ • మీటింగ్స్ సిటౌట్స్
• సెర్వెంట్ రూమ్ స్పేస్
• సిసి కెమెరాలు, ఎలక్ట్రిక్ ఫెన్సింగ్
• ప్రతి ఫ్లాట్ కి సోలార్ లైటింగ్ మరియు బోర్ సదుపాయాలతో
రేట్: గజం రూ.20,000/-
15 సెంట్లు (750 గజాలు) నుండి 50 సెంట్లు 2500 గజాలు వరకు
కాంటాక్ట్: 9502168948

రెడీ టు ఆక్యుపై డూప్లెక్స్ (3BHK) - 1690, 2BHK-845, 1200 sft ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ఆర్టీసీ కాలనీ గుంటూరు. Ph: 9701162258, 7569916405.

బృందావన్‌గార్డెన్స్ 4వ లైను శ్రీనివాసం అపార్ట్‌మెంట్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK (2295 Sft) డీలక్స్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 94934 45666.

శ్యామలానగర్ మెయిన్‌రోడ్డు రిక్రూట్‌మెంట్ ఆఫీస్ దగ్గర యోగేష్ ఎస్టేట్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK (2160 Sft) డీలక్స్ లగ్జరీ ఫ్లాట్ అమ్మకం. 94934 45666.

గుంటూరు టౌన్ ఇన్నర్ రింగ్‌రోడ్డు YSR బొమ్మ దగ్గర హంసిని ఎన్‌క్లేవ్‌లో west facing Flat No. 202, 1220 s.ft. గల Flat అమ్మబడును. Cont: 97015 41491.

గుంటూరు అరండల్‌పేట 5/ 3లో చుక్కపల్లి టవర్స్ 2nd ఫ్లోర్ 501 చ॥అ॥ మంచి కండిషన్‌లో ఉన్న సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. Ph: 98493 38355.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీటు ఆక్యుపై 3BHK - 2300 Sft డ్యూప్లెక్స్, 2BHK - 1150 Sft. ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్ అమ్మకం. 94909 60449.

గుంటూరు సిటీ, పండరీపురం, 5 వ లైను, తులసి మేజెయిర్ అపార్ట్‌మెంట్‌లో 1120 & 1230 Sft, 2BHK, East & West ఫేసింగ్, ఫుల్లీ ఫినిష్డ్ ప్రీమియం ఫ్లాట్స్, Ready to Occupy బుకింగ్స్ కలదు. ✆ 93939 37179, 83284 19438.

తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామములో RS స్ప్రిగాన్ రెసిడెన్సీ, 3వ అంతస్తులో Flat No.2 బ్యాంకు వారు ద్వారా అమ్మకము కలదు. 9550195135, 9959831538.

గుంటూరు LIC కాలనీ 2వ లైన్ స్తంబాల గరువు శ్రీ వెంకట కార్తికేయ రెసిడెన్సీ నందు 2400 sft నార్త్ ఫేసింగ్ సూపర్ డీలక్స్ ఫ్లాట్ గ్రౌండ్ ఫ్లోర్ 1 ఫ్లాట్ మాత్రమే ఉన్నది. 94919 42233.

గుంటూరు పట్టాభిపురం రవీందర్ నగర్ మూడో లైను సౌత్ ఫేసింగ్ శ్రీ మణికంఠ టవర్స్ ఫస్ట్ ఫ్లోర్ ఫుల్ ఫర్నిచర్‌తో 1750 sft గల 3BHK ఫ్లాట్ అమ్మబడును. Ph: 94910 35901.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ గోరంట్ల యాదవుల డొంక సాయిసౌధ అపార్ట్‌మెంట్ రోడ్డు 215 చ॥గ॥ 2BHK, 3BHK పడమర ఫేస్ న్యూ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్, మున్సిపల్ వాటర్, బ్యాంక్ లోన్ 98495 10021.

గుంటూరు, నగరాలు, పాండురంగనగర్, 1 వ లైను, 298 చ॥గ॥ నార్త్ ఫేస్, 3B/R ఇల్లు + హాలు, డైనింగ్, పూజ గది, గార్డెన్ కార్ పార్కింగ్‌తో సహా (63.6X42.2) 92464 86559, 92944 03822.

BAPATLA

బాపట్ల నరాలశెట్టివారి పాలెంలోని స్కూల్ బిల్డింగ్ అమ్మబడును. 27సెంట్ల స్థలంలో 6000 చ.అ. బిల్డింగ్ స్కూల్స్ కి, హాస్పిటల్స్ కి ఎంతో అనుకూలంగా ఉన్నది. కావాల్సిన వారు సంప్ర: 9393939989.

BRODIPET

House for sale at 5/21 Brodipet, Guntur 35ft X 55.6ft (215.83yards), South and North Roads, price 60000 yard, Ph:8008999399.

బ్రాడీపేట 5/21, పడమర+ఉత్తరం కార్నర్ (21X48) ఫేస్, 118 గ॥, క్రింద 2BHK+ పైన రేకుల ఇల్లు. 16 వేలు అద్దె వచ్చు ఇల్లు అమ్మబడును. 85 LK. 94402 63600.

KOTHAPETA

గుంటూరు, కొత్తపేట, శివాలయం ఎదురు వీధి Dr.No: 12-14-7, ఉత్తరం ఫేసింగ్, 184 చ॥గ॥ స్థలములో 2 బిల్డింగులు కలిగి అమ్మకానికి కలవు. 99855 11611.

OLD GUNTUR

పాత గుంటూరు/ రెడ్డి స్ట్రీట్/ జెండా చెట్టు ప్రక్కన/ 203 గజాలు/ 1.35 Cr/ 2BHK బిల్డింగ్/ స్పాట్ రిజిస్ట్రేషన్/ నోమీడియేటర్స్/ కొనదలచిన వారు డైరెక్ట్‌గా సంప్రదించగలరు. ✆ 99855 04748.

INNER RING ROAD

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్, శ్రీ కన్వెన్షన్ దగ్గర, మెయిన్ రోడ్ ఫేస్, 3 ఫ్లోర్స్ బిల్డింగ్, 4 షాప్స్, 1 మినీ హౌస్ అమ్మకానికి కలదు. 99453 42875.

ఇన్నర్‌రింగ్ రోడ్డు, విజయ డిజిటల్ ఎదురు రోడ్‌లో ఉత్తరం/ పడమర కార్నర్ 70 గజాల G+2 బిల్డింగ్ కొత్తది అమ్మబడును. 63059 54796.

TENALI

తెనాలి రామలింగేశ్వరపేట తోటవారివీధి - 2 లో 101 గ॥ పడమర ఫేస్ 2 అంతస్తుల బిల్డింగ్ (60 లక్షలు) అమ్మబడును. ✆: 62819 75149.

GENERAL

Guntur 257 Sq.Yds. SVN Colony, 6th Lane, Opp: Varalakshmi Old Age Home, Netaji Nagar Colony Rd. House for Sale. Ph: 9056789919.

85గజాల స్థలములో 2 గదుల తూర్పుఫేసింగ్ రేకుల ఇల్లు అమ్మబడును. చందన బ్రదర్స్ వెనుక సందులో గుంటూరు. ✆ 98482 67598.

గుంటూరు, నందివెలుగు రోడ్డులో రైల్వేగేట్ దగ్గర 500 చ॥గ॥, G+1, కమర్షియల్ బిల్డింగ్ 5,000 చ॥అ॥, 3 ఫేజ్ పవర్, మున్సిపల్ నీరు, బిల్డింగ్ అమ్మబడును. ✆ 94402 57131.

హైదరాబాద్, పెద్దఅంబర్‌పేట హైవే దగ్గరలో మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో MIVAN టెక్నాలజీ కన్‌స్ట్రక్షన్, 4BHK ప్రీమియం లగ్జరీ డూప్లెక్స్ 516 విల్లాస్ సేల్, 4.5 ఎ॥ లగ్జరీ పార్క్, లక్షSFT లగ్జరీ ప్రీమియం క్లబ్ హౌస్. HMDA & RERA అప్రూవ్డ్. Ph. 9666685222.

అమరావతి రోడ్, మల్లికార్జునపేట, 5వ లైన్ 300 గజాలలో కొత్తగా నిర్మించబడిన ఈస్ట్ ఫేసింగ్ న్యూ హౌస్ 3 స్టేర్స్ బిల్డింగ్ అమ్మబడును. (నో బ్రోకర్స్). 98481 48728.

గుంటూరు, వసంతరాయపురం ప్రక్కన వెంగళరావు నగర్, 2/1 వ లైన్ 61 గజాల (16.5 x 33.5) డుప్లెక్స్ RCC డాబా మంచినీటి కుళాయి, వసతితో అమ్మబడును. బ్యాంక్ లోన్ కలదు. 97048 52333. నో బ్రోకర్స్.

ఇల్లు అమ్మకమునకు కలదు G+1, 2BHK - 4 పోర్షన్స్, టెర్రస్ రాజీవ్ గాంధీనగర్, 4వ లైను సచివాలయము వెనుక, గుంటూరు. Cell: 80965 91391.

10లక్షలకే నగరాలులో స్వాధీనపత్రంగల 48 గజాల రేకుల ఇల్లు, 25 ల॥ కే గోరంట్లలో 45 గ॥ G+1 బిల్డింగ్, 52 ల॥కే బ్రాడీపేటలో 65 గ॥ బిల్డింగ్ అమ్మకం. ✆ 93810 60509.

LAND FOR SALE

GENERAL

25 Acers Farm Land Sale @ Piduguralla A.P (Amaravathi) 18 Lakhs per Acer. Cont: 9908228185.

NH-16 సమీపంలో కేర్ డెంటల్ కాలేజ్ వెనుక, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతితో (LP No.7/15) అభివృద్ధి పరచి, ప్రతిపాదిత ORR ను ఆనుకొని 5,780 చ.గ. వెంచర్ అమ్మకమునకు కలదు. సంప్ర. 99597 77928, 89783 69494.

10 సెంట్లు స్థలం అమ్మబడును. (45x96) తూర్పు ఫేసింగ్, 18 అడుగుల రోడ్, వైస్‌రాయ్ హోటల్ ప్రక్కన, రేపల్లెపట్నం నుంచి పెనుమూడి వెళ్ళే రోడ్డు. Ph: 9505885993, 9393107955.

తూ॥గో॥జిల్లా నల్లజర్ల మం॥ పోతవరం గ్రామంలో 4 ఎ॥ 80 సెం॥ లేత పామాయిల్ భూమి & కొయ్యలగూడెం మం॥ పొంగుటూరులో కొయ్యలగూడెం రోడ్‌ను ఆనుకొని 2 ఎ॥ 09 సెం॥ కొబ్బరితోట అమ్మకము. Cont: 98494 38306.

గుంటూరు సిటీ, అరండల్‌పేట 1/3వ లైన్‌కి 60 అ॥ల రోడ్ ఫేసింగ్‌తోను మరియు 2/3 లైన్‌కు 33 అ॥ల రోడ్ ఫేసింగ్ గల 45x90 కొలతలతో ఖాళీస్థలం అమ్మకానికి కలదు. ✆ 9393937179.

గుంటూరు, మహాత్మాగాంధీ ఔటర్ రింగ్‌రోడ్డు దగ్గర గల 30 సెంట్లు పంట పొలము అమ్మకమునకు కలదు. సంప్రదించండి. Ph: 93900 11971.

PLOT FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు to అమరావతి రోడ్డు డిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర మరియు తాడికొండ X రోడ్స్ దగ్గరలో CRDA & RERA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కొరకు సంప్ర 97014 86924.

రాజధాని చేరువలో అమరావతి టౌన్ గుడి దగ్గర ఇండ్ల మధ్యలో CRDA LP తో ప్లాట్స్ కలవు. 80% బ్యాంక్ లోన్ కలదు. గజం రేట్: 15999/-. Ph: 9030746514, 9441105255.

KOTHAPETA

గుంటూరు, కొత్తపేట, ఓల్డ్ క్లబ్ రోడ్ మల్లిక స్పైయిన్ కొత్త బిల్డింగ్ దగ్గర (60X45), 300 చ॥గ॥, దక్షిణం ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. 99493 39199, 82474 29664.

NALLAPADU ROAD

గుంటూరు, మిర్చియార్డు దగ్గర "శ్రీరాంనగర్" మెయిన్ రోడ్డుకు ఆనుకొని 450 చ॥గ॥ (40x100) కొలతలు గల ఉత్తరం/ దక్షిణం గల కమర్షియల్ బిట్ స్థలం అమ్మకము. Ph: 93971 76039.

గుంటూరు, ఆదర్శనగర్ నల్లపాడు రోడ్డు నుండి CH పేట రోడ్డు వెళ్ళే దారిలో మెయిన్ రోడ్డు పడమర ఫేసింగ్ 69X104 కొ॥, 815 చ॥గ॥ ఖాళీ స్థలము అమ్మబడును. (కళ్యం అంజిరెడ్డి గారి గూడెం ప్రక్కన) 80743 37884.

NARASARAOPETA

నరసరావుపేటను ఆనుకొని కేసానుపల్లిలో మాగం పుల్లారావు నగర్‌లో 290 చ॥గ॥ ఫ్లాట్ నెం: 57 అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 63036 18198 & 98859 33636.

TENALI

కొల్లిపర తూములూరు జంక్షన్ నుండి కొల్లిపర వెళ్ళే మెయిన్‌రోడ్ ఆనుకొని పెట్రోల్ బంక్ ఎదురుగా 30 అ॥ రోడ్డు, చుట్టూ ఇళ్ళుతో అన్ని దిక్కుల ఫేసింగ్‌తో 200, 250 గ॥ ప్లాట్లు కలవు. ✆ 80747 88127.

GENERAL

Guntur to Vijayawada Highway Rain Tree Building Opposite, 460 Sq.Yds. Highway 4th Site. Cont: Direct Owner Venkatesh - 9705999995.

CRDA Plot for Sale : తాడికొండ నుండి తుళ్లూరు వెళ్లే దారిలో 180 గజాలు CRDA అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకమునకు కలదు. గజం @ 16,500/-లు సంప్ర. ✆ 85001 83894.

అమరావతి రాజధాని రోడ్డు నిడుముక్కల వద్ద వెంచర్లో 33x40 కొ॥గల చ॥గ॥ E/F ప్లాట్స్ & తాడికొండ దిడుగులో అతికొద్ది ప్లాట్స్ అమ్మకం. బ్యాంక్‌లోన్ సౌకర్యం. ✆ 9505506049.

చీరాల - ఉడ్ నగర్‌లో ఇండ్ల మధ్యలో తక్షణమే నిర్మాణానికి అనువైన 6 సెంట్లు ఖాళీ స్థలము మున్సిపల్ వాటర్ కనెక్షన్‌తో అమ్మకమునకు కలదు. ✆ 98489 11566.

గుంటూరు బస్టాండ్ దగ్గర RT C కాలనీ Extn. అయ్యప్ప నగర్ 1వ లైను నందు 266.66 Sq.yds (40X60) అమ్మబడును. సౌత్ ఫేస్, క్లియర్ టైటిల్ 98494 20824.

చిలకలూరిపేట నరసరావుపేట హైవేలో కాపూరు పెట్రోల్ బంక్ ఎదురు, లింగం గుంట్ల నందు DTCP అప్రూవల్ ప్లాట్లు మరియు మార్కాపురం వద్ద ఫామ్ ల్యాండ్స్ తక్కువ ధరలో కలవు. సంప్ర. 93915 26523.

AP రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో ఉన్న రెసిడెన్షియల్ & కమర్షియల్ ప్లాట్లు కొరకు సంప్రదించగలరు. ✆ 92472 41154.

కొండవీడు - బోయపాలెం. ఇన్వెస్ట్ మెంట్ కోసం. CRDA అప్రూవ్డ్ ప్లాట్స్ రెంటల్ డిమాండ్ ఉన్న అద్భుతమైన ఏరియా. ప్రతి ఒక్కరు కొనగల అనుకూలమైన రేటు. చ.గ. రూ.8,500/-లకే. 93900 37605.

తాడికొండ CRDA అప్రూవ్డ్ మెగా వెంచర్స్‌లో స్పాట్ రిజిస్ట్రేషన్. 250 గజాల ఈస్ట్ ఫేస్ ఫ్లాట్స్, 183 గజాల వెస్ట్ ఫేస్ ఫ్లాట్స్ అమ్మబడును. సం॥ 73962 46599.

కొనబడును: విజయవాడ బందరు రోడ్డులో & కానూరు నుండి ఉయ్యూరు వరకూ అన్ని Layout, Non లేఅవుట్ ప్లాట్స్ అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 98484 32502.

గుంటూరు బైపాస్ రోడ్డులో కొత్తగా నిర్మిస్తున్న లలిత హాస్పిటల్ బిల్డింగ్ రోడ్డు 45 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. సంప్ర 98483 71937 నో బ్రోకర్స్.

గుంటూరు, RTC కాలని మెయిన్‌రోడ్డు, భాష్యం స్కూలు ఎదురు 60 అడుగుల రోడ్డు ఉత్తరం ఫేసింగ్ కమర్షియల్ 225 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. ✆: 94417 17250.

పేరేచర్ల హైవే రోడ్డు, పాలిటెక్నిక్ కాలేజి దగ్గర మెయిన్‌రోడ్లో 8000 చ॥గజాల స్థలం అతి తక్కువ ధరకు లభించును. సంప్ర॥ పాలబూత్ మస్తాన్‌వలి, రామిరెడ్డితోట 1వ లైను. D.No: 12-1-117, గుంటూరు. Ph:98666 68822.

గుంటూరు, గోరంట్ల డాక్టర్ ప్లాజా అప్రూవ్డ్ లేఔట్ 410 చ॥గ॥ మరియు ఓంకార్ నందు 450 చ॥గ॥ స్థలాలు అమ్మకానికి కలవు 97008 52626.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు
గుంటూరు, ఆర్.టి.సి. బస్టాండుకు దగ్గరలో నందివెలుగు రోడ్డులోని వస్త్రలత కాలనీ, 120 అ॥ మెయిన్‌రోడ్డు ఫేసింగ్
3354 చ॥ గజాల కమర్షియల్ స్థలము అమ్మకమునకు కలదు.
✆9493445666

SHOP FOR SALE

GENERAL

Guntur Arundelpet 9/3 లో south facing new commercial space అమ్మబడును. Ph: 9885796021, 8500445720.

LEASE

GENERAL

పల్నాడు జిల్లా, నరసారావుపేట రావిపాడు రోడ్‌లో కమ్మ హాస్టల్ ఎదురుగా గల 26 సెంట్ల ఖాళీ స్థలం లీజుకు ఇవ్వబడును. సంప్ర: 9848159618.

LEASE/ RENT

GENERAL

కోటి కాంప్లెక్స్ మొత్తం 4 ఫ్లోర్లు + సెల్లార్ ప్రతి ఫ్లోర్ 2500 Sft ప్రసన్నాంజనేయ స్వామి గుడి ప్రక్కన మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్ రైల్వేగేటు దగ్గర, గడ్డిపాడు, గుంటూరు-1, ✆: 93466 65750, 81259 30785.

స్కూల్ & కాలేజీ బిల్డింగ్ లీజుకు
గుంటూరుకు అత్యంత చేరువలో నూతనంగా CBSE స్కూల్ మరియు కాలేజీల కొరకు, అన్ని రకముల అనుమతులకు అనుగుణంగా నిర్మించిన భవనములు (55,000 చదరపు అడుగులు) అన్ని సదుపాయాలతో 5 ఎకరాల విస్తీర్ణంలో లీజుకు ఇవ్వబడును.
☎ : వివరాలకు : ☎
94408 40509
93478 76171
94948 05749

WANTED

GENERAL

ప్రముఖ నిర్మాణ సంస్థకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి నగరాలలో అపార్ట్‌మెంట్స్ నిర్మాణం కొరకు స్థలం కావలెను. ✆ 82977 01800.

TO LET

3bhk, Suryachandra Apartments, Brodipet, 1/17, Guntur. Cell No: 98499 55036 Tolet.

New 2.5 BHK; 1st Floor Perfect Vastu Flat for Rent in Rohani Residency 1st Ln, Sri Krishna Devaraya Nagar, Near LIC Colony, Guntur. Rent Rs: 13,000/-. ✆ 99086 52361 & 94931 92362.

Brodipet Indp E/F 6 Rooms 1000 Sft Two WRs Open Car Parking Govt/PSU Employees Brahmin/Vysya Families only ✆ 94910 44465 / 93469 58137.

3bhk furnished flat for rent@ 4/2 Pandaripuram, Guntur. With 4 Ac's, 2 Geyser, Chimney, Aquaguard, contact Ph: 93986 50728.

నంబూరు దగ్గర లింగంనేని Raintree పార్క్‌లో సింగిల్ రూమ్, with ఫుల్ ఫర్నీషింగ్ సూపర్ మార్కెట్, హోటల్స్, టెంపుల్స్, ATM, రైతుబజార్, గేటెడ్ కమ్యూనిటీ వసతులతో Rentకు కలదు. ఫోన్: 9394712055.

2 BHK FLAT For TOLET
Manjeera Monarch Vishnu block Super Luxury flat 2 plus 1 bed, leaving room National Highway between near TDP office & Police Head Quarters at Vaddeswaram flat for tolet. All facilities well kitchen, fridge, Dinining Table, 6 x 6 beds,TV, Pooja mandir etc.,
9491926525

గుంటూరు సిటీ నెహ్రూనగర్ 5వ లైను డోర్.నెం: 8-6-102 నందు గల డూప్లెక్స్ ఇల్లు నెలకు రూ॥ 30,000/- అద్దెకు ఇవ్వబడును. ✆ 99598 17484.

SVN కాలనీ ఎక్స్టెన్షన్, తారకరామా నగర్ 2వ లైన్ SR Elite అపార్ట్మెంట్ నందు 4BHK (2890 Sft) వెస్ట్ ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ 3rd ఫ్లోర్‌లో అద్దెకు కలదు. 94910 34747.

నవలూరు (మంగళగిరి)లో మెయిన్ రోడ్, వాటర్ ట్యాంక్ దగ్గర మంచి ఓపెన్ స్పేస్ గల 2 BHK ఇండిపెండెంట్ ఇల్లు అద్దెకు కలదు. ✆: 83330 24850, 81218 03506.

800sft, 1st ఫ్లోర్, సెమీ ఫర్నీషడ్ ఫ్యాన్స్‌తో స్టూడెంట్స్/ ఆఫీస్ ఫ్యామిలీకి అద్దెకు కలదు. 1st లైన్, కొరిటిపాడు, బాలాజీ కార్ ట్రావెల్స్ దగ్గర. 98491 68170.

3 BHK Indep House, Semi furnished, car parking only for Employee's family, Nr. Max showroom, Brundavan Gardens, Guntur. ✆ 91544 07814.

గుంటూరు, 1/18 బ్రాడీపేట, శ్రీ సూర్యచంద్ర రెసిడెన్సీ 5వ ఫ్లోర్ ఫ్లాట్ నెం: 404 వెస్ట్ ఫేసింగ్ 2BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును. Ph: 80197 89039.

COMMERCIAL

GODOWN for rent 7000 sft with metal roof top & separate good office room available at Kamma Sesaiah grounds, main road, Etukuru road, Guntur. Ph: 98484 77544.

గుంటూరు చిల్లీస్ రెస్టారెంట్ వెనుక శ్రీరామ్ నగర్ 2 వ లైను నార్త్ ఈస్ట్ ఫేసింగ్ 700 చ॥గ॥ స్థలము నర్సరీ, గోడౌన్ కొరకు అద్దెకు ఇవ్వబడును. ✆ 97019 99545, 94904 85878.

గుంటూరు; పట్నంబజార్; మెయిన్‌రోడ్డు; పెట్రోల్ బంక్ దగ్గర (DBS బ్యాంక్ బిల్డింగ్) - 1650 Sft; గ్రౌండ్ ఫ్లోర్ బ్యాంకులకు/ ఆఫీసులకు/ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. ✆ 98486 14420.

గుంటూరు, గుంటూరువారి తోట 8వ లైన్, 3rd ఫ్లోర్, 1000 Sft, లిఫ్ట్ సౌకర్యంతో ఆఫీసులకు/ క్లినిక్స్ అద్దెకు కలదు. 91335 19353.

తెనాలి చెంచుపేట మెయిన్ రోడ్‌లో G+5 కమర్షియల్ బిల్డింగ్ 30,000 S.Ft. ఫ్లోర్‌వైజ్‌గా) మొత్తంగా లీజుకు/ అమ్మకం. & 790 గ॥లోని డూప్లెక్స్ ఇల్లు అమ్మకం. ✆: 80880 28917.

VJA, బందరురోడ్డు, టిక్కిల్ రోడ్డులో Manor Food Plaza ఎదురుగా, IInd ఫ్లోర్‌లో, 1500 S.Ft Plug & Play ఆఫీసులకు A/C, ఫర్నీచర్‌తో సహా అద్దెకు కలదు. ✆ 98484 67899.

గుంటూరు to ప్రత్తిపాడు, హైవే ఈస్ట్ రోడ్ ఫేసింగ్ 16000 sft వేర్ హౌస్ గోడౌన్ 3 ఫేస్ పవర్ అన్ని వసతులతో అద్దెకు కలదు మరియు దాల్ మిల్‌లో సూపర్ వైజర్ కమ్ కార్ డ్రైవర్ కావలెను. 98494 51145.

భవనం అద్దెకు ఇవ్వబడును
ఒంగోలు, అంజయ్యరోడ్, బ్రిలియంట్ కంప్యూటర్ ఎదురు, 9000 చ॥అ॥ల, 5 ఫ్లోర్స్ బిల్డింగ్ లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు ఇవ్వబడును. (ప్రైమ్ లొకేషన్)
సంప్ర:80991 11517

తెనాలి కొత్తపేట SBI రోడ్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ 2000 sft, 1st, 2nd, 3rd ఫ్లోర్స్ ఒక్కొక్కటి 3000 sft సెల్లార్ పార్కింగ్‌తో మొత్తంగా/ విడివిడిగా అద్దెకు ఇవ్వబడును. ✆ 78715 04555.

గేదెలఫారం, తెనాలి దగ్గర కఠెవరం నుండి కోపల్లె వెళ్ళు రోడ్డు ప్రక్కనే ఎ॥ 1.25 మెరక పొలం చుట్టు ఫెన్సింగ్, 2 పెద్ద షెడ్లు, బోరు, 24 గం॥ కరెంటుతో ఉన్నది గేదెలు, కోళ్ళు, గొర్రెలు, కుందెళ్ళు పెంపకానికి అద్దెకు. ✆ 98667 32178.

గుంటూరు బ్రాడీపేట 4/11లో తూర్పు ఫేసింగ్ 1st Floor 1600 చ॥అ॥ RCC బిల్డింగ్ Hostels/ Offices గాని అనువైనది. Ph: 70321 37583.

మొదటి-రెండవ అంతస్తు 3BHK డ్యూప్లెక్స్ ఇల్లు, ఎక్స్‌ట్రా రూమ్ (3600 Sft) గల ఇల్లు అద్దెకు కలదు. కమర్షియల్ & ఆఫీసులకు ఇవ్వబడును. లిఫ్ట్, 2 కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. బృందావన్ గార్డెన్స్ 4వ లైను, గుంటూరు. 92467 72777.

NH-5, అంకిరెడ్డిపాలెం, ప్రణతి కోల్డ్ స్టోరేజ్ దగ్గర, వాసవి కన్యకా కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్, నెంబర్: 315 గల షాపు అద్దెకు కలదు. 90304 72111.

నేషనల్ హైవే, బొంతపాడు రోడ్డు, విష్ణుప్రియ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్, షాప్ నెంబర్ 30, ఈస్ట్ ఫేసింగ్, షాపు అద్దెకు కలదు. 90304 72111.

గుంటూరు, బ్రాడీపేట 4వ లైనులోని రఘు మ్యాన్షన్‌లో (శంకర్‌విలాస్ ఎదురుగా) 4వ ఫ్లోర్‌లో 1103 చ॥అ హాలు అద్దెకు ఇవ్వబడును. మరియు లీజుకు ఇవ్వబడును. ✆ 94926 05790.

గుంటూరు, అరండల్‌పేట, 5/1 లైన్‌లో గ్రౌండ్ ఫ్లోర్ 2 రూమ్స్ ఆఫీస్ కమర్షియల్ పర్పస్‌కీ అద్దెకు కలదు. అద్దె: 10k. 98482 20853.

గుంటూరు, పట్టాభిపురం, స్వామి థియేటర్ దగ్గర గ్రౌండ్ మరియు 1st ఫ్లోర్ రెండు కలిపి సుమారు 3000 చ॥అ॥ బిల్డింగ్ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. Ph: 94949 97796.

షోరూం/ షాపుకి అద్దెకు తూర్పు దిక్కుగల గ్రౌండ్ ఫ్లోర్ -800 sft & 1వ ఫ్లోర్ - 800 sft కలిపి అద్దెకు ఇవ్వబడును. లాలాపేట, చందన బ్రదర్స్ ప్రక్కన, గుంటూరు. Ph: 99481 97803.

గుంటూరు, విద్యానగర్ 3/2, నార్త్ ఈస్ట్ కార్నర్, 1st ఫ్లోర్, 2 బెడ్ రూమ్ హౌస్ మరియు బట్టల షాపు అద్దెకు ఇవ్వబడును. 90520 43456.

SECOND SALE

స్కూల్ మరియు కాలేజిలకు అవసరమైన విద్యార్థులు క్లాసు రూమ్‌లో చదువుకునే మంచి నాణ్యమైన పాత బెంచీలు అమ్మబడును. కావలసినవారు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91000 69416.

JOBS

Wanted Field Assistants for Banking work. Guntur local male persons only: 63095 33476.

Wanted Qualified & Experienced academic Incharges, Teachers for I to V Classes all Subjects, PET & Receptionist (with computer knowledge) Sumedha High School, NGGO's colony, Guntur. 94408 84154.

TADEPALLI TVS showroom requires fresh & exp Service, Sales TL, Exec's, telecallers, computer operators. Sal: 12k+. Ph: 91331 98889.

Wanted Nursery - 2nd Experienced Mother Teachers, 3rd - 7th Telugu, Science Teachers. C.R. English Medium School, Old Guntur. 99489 99838.

Wanted Teachers to Teach English, Hindi, Maths, Science for 1st to 7th. Sri Pavan EM School, Near Chuttugunta, Guntur. 98480 53925.

Wanted Male/Female Accountant with +2 Yrs of exp. Q: B.Com with Tally & Gst working exp. Time: 9AM - 7PM. Sal: 15k-20k. 98480 18386.

ASTRO Vision 3D Planetarium company Required Marketing executives experience 1year. Work at Guntur Dist. OFC: brundavangardens, gnt. 89198 90235.

Wanted Accountant Q: Graduate/CA or CMA Inter with experience of Accounts in Tally and Having MS Excel, Word Knowledge to work at cold Storage & Chillies Business at Guntur. ✆ : 93941 52990.

గుంటూరు, కొత్తపేటలోని ప్రముఖ స్కాన్ సెంటర్లో కంప్యూటర్ నాలెడ్జ్ నందు అనుభవమున్నకంప్యూటర్ ఆపరేటర్లు(F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. 70135 30866, 79956 69966.

గుంటూరు, బ్రాడీపేట, 4/14 వ లైన్‌లోని శ్రీరామ మెడికల్స్ రిటైల్ షాపులో సేల్స్‌బాయ్స్ కావలెను. అనుభవమున్న వారికి ప్రాధాన్యత. వ: 40 సం॥ లోపు. లోకల్ పర్సన్స్ మాత్రమే. 98498 88860.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబం నందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220.

మహిళలు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ మీ ఊర్లోనే ఉంటూ పార్ట్ టైం/ ఫుల్ టైంగా పనిచేస్తూ అదనపు ఆదాయం కోసం మమ్మల్ని సంప్రదించండి 94942 85615.

కొత్త కారుకు ఎటువంటి దురభ్యాసాలు లేని ఆరోగ్యవంతుడైన "మంచి డ్రైవర్" కావలెను. అర్హత: 10th పాస్, వ॥ 25 to 35 సం॥లు సంప్ర॥ Ph: 63017 16895.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

తెనాలి మద్రాస్ ప్రీమియం కాఫీ షాపు గంగానమ్మపేట/ సుల్తానాబాద్‌లో పార్ట్/ ఫుల్ టైం చేయుటకు యువతీ, యువకులు కావలెను. 8 గం॥ డ్యూటీ. ఆకర్షణీయమైన జీతం. ✆ 98851 25515.

VODAFONE idea లో తెనాలి మరియు పరిసర ప్రాంతాలు మంగళగిరి మరియు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సేల్స్ ప్రమోటర్లు (M/F) కావలెను. జీతం - 12 వేలు + ఇన్సెంటీవ్స్. ✆ 77991 22338, 99666 66573.

లేడీస్ & జెంట్స్ విజయవాడ ఏరియాల్లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం 12 వేలు. రూం, ఫుడ్‌తో అయితే 8 వేలు. 12 గం॥ డ్యూటీ. వయస్సు 40 లోపు. ప్రతి నెల 30న పేమెంట్. ATS సెక్యూరిటీ. ఫోన్ : 8106161821.

గుంటూరు, తెనాలి, రేపల్లె, సత్తెనపల్లి, బాపట్లలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ మరియు టీం లీడర్స్ కావలెను. సంప్రదించవలసిన నెంబర్: ✆ 63004 90073, 63099 43859.

బార్ & రెస్టారెంట్లో చేయుటకు P/టైం, F/టైం వెయిటర్లు, లిక్కర్ బాయ్స్, కిచెన్ సూపర్వైజర్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. రూం+భోజన వసతి కలదు. ✆ 81431 98968, 95732 71161.

మెస్ ఇన్‌ఛార్జులు కావలెను. కనీసం 3 సంవత్సరములు హోటల్‌లో (లేదా) కాలేజి మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. వంటకు ఉపయోగించే ఆధునిక పరికరాలైన గ్యాస్, స్టీమ్, తరిగే పరికరాలు, గ్రైండర్లు, చపాతి తయారీ యంత్రాలు వాడటం తెలిసి ఉండాలి. పనిచేయు స్థలం: గుంటూరు. జీతం: 30,000/- . సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 89784 80429/ 35.

నర్సింగ్ స్టాఫ్ (ANM, GNM, B.Sc. కనీసం 3 సం॥ అనుభవం), ఎనస్తీషియా టెక్నీషియన్, రిసెప్షనిస్ట్ (F) (3y Exp.) డేటా ఎంట్రీ ఆపరేటర్స్ (డిగ్రీ కంప్యూటర్) కావలెను. లైఫ్ హాస్పటల్, ఓల్డ్ క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు. 0863 2244277, 99598 12978.

గుంటూరు, బ్రాడీపేట 4/19వ లైన్ మా ఇంట్లో వుంటూ రెండు సం వయస్సు గల 2 పిల్లలను చూసుకుంటూ ఇంటి పనిచేయుటకు పనిమనిషి (స్త్రీ) కావలెను. 94931 73563.

గుంటూరులో ప్రముఖ Chillies Export కంపెనీ నందు పనిచేయుటకు Tally & GST లో 1-2 సం॥ అనుభవమున్న Accountants (Female) కావలెను. 80560 04856.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకు గుంటూరు, మంగళగిరి, సత్తెనపల్లి, రేపల్లె, చిలకలూరిపేట ఏరియాలో రికవరీ ఎగ్జిక్యూటివ్స్. జీ. 15k-20k + ఇన్సెంటివ్స్ మరియు గుంటూరు సిటీలో లేడీ టెలికాలర్స్ కావలెను. జీ: 10k-12k. 70938 94522, 72070 76872.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 17K. ✆ 85209 80099, 85208 74499.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను/ పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96405 28899, 96406 48899.

నిత్యవసర వస్తువులతో ఇంటి నుండి Smart Mobile తో (నెలకి 10,000/- to 30,000/- సంపాదన) వివరాలకు మీపేరు, జిల్లా Whatsup చేయండి. ✆ 8885553830.

ప్రముఖ క్లాత్‌షాప్ గుంటూరు నందు బిల్లింగ్ చేయుటకు అనుభవం కలిగిన స్టాఫ్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర: 98494 14145.

A.R.వాటర్ సొల్యూషన్స్ కంపెనీ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, సేల్స్ & సర్వీస్ బాయ్స్ Q: ITI & డిగ్రీ కావలెను. ✆: 96407 35586, 88867 08618.

గుంటూరు నవభారత్ నగర్ 2వ లైనులో జయాస్ నవరంగ్ శారీస్ ప్రింటింగ్ నందు బ్లాక్ & స్క్రీన్ ప్రింట్ చేయుటకు ఎంప్లాయీస్ కావలెను. ట్రైనింగ్ కూడా ఇవ్వబడును. ✆ 94416 92877.

విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్స్-3, హెల్పర్స్-5. 30 సం॥లోపు. జీ: 18-25,000/- ట్రైనింగ్ / భోజనం/ వసతి-ఫ్రీ. ✆ 91771 77244.

డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, అనుభవం ఉన్న కార్ డ్రైవర్ మరియు ప్రముఖ జ్యూయలరీ షోరూంలో పనిచేయుటకు మంచి అనుభవం కలిగిన స్టోర్స్ మేనేజర్ వెంటనే కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 89888 73339, 95020 55553.

గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగి, కంప్యూటర్ అనుభవం ఉన్న క్లర్క్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం. సంప్ర.99852 37668, మెయిల్: bhavansguntur@gmail.com

గుంటూరు, లాలాపేటలోని శాంతి గోల్డ్ షోరూం నందు పనిచేయుటకు జ్యూయలరీ సేల్స్‌లో మంచి అనుభవం ఉన్న సేల్స్‌మెన్స్ కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. 94402 91990, 77992 24616.

ప్రముఖ విద్య సంస్థ నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగిన యువకులు (3) కావలెను. స్కిల్స్ - MS Office, Excel. Age - 30 below, గుంటూరు. 89191 23165.

గుంటూరు పట్టాభిపురం : ట్రాన్స్‌మీడియా ఫైబర్ నెట్ నందు పనిచేయుటకు టెక్నీషియన్ కావలెను (M) అర్హత 10th జీతం 9000/-. 73866 00033.

Urgently Need Reception Cum Councillor in Vaddeswaram (Tadepally) Contact: 88854 55477.

ఒక ప్రముఖ రెసిడెన్షియల్ కాలేజి వారి మెస్‌లో పనిచేయుటకు వర్కర్స్ మగవాళ్ళు మాత్రమే కావలెను. కేవలం శాఖాహార వంటలు మాత్రమే. పనిచేయవలసిన ప్రదేశం: గుంటూరు, 1.కర్రీస్ మాస్టర్: 30,000/- , 2.కర్రీస్ అసిస్టెంట్: 20,000/-, 3.టిఫిన్ మాస్టర్: 30,000/-, 4.టిఫిన్ అసిస్టెంట్: 20,000/- 5.గ్రైండర్ వేసే వాళ్ళు: 20,000/-, 6.కూరగాయలు కోసేవారు: 20,000/-, 7.మెస్ ఆహారం తీసుకు వెళ్ళే వర్కర్స్: 10,000/- జీతాలు ఇవ్వబడును. భోజనం మరియు వసతి కల్పించబడును. మా దగ్గర చేరేవారు అందరూ తప్పని సరిగా అడ్రస్ ప్రూఫ్ తప్పక చూపించవలెను. కనీసం 3 సం॥లు హోటల్‌లో (లేదా) కాలేజి మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 89784 80429/35.

గుంటూరు, పాత గుంటూరు ఆంజనేయ స్వామి గుడి దగ్గర నూతనంగా ప్రారంభిస్తున్న టిఫిన్ సెంటర్ నందు పనిచేయుటకు అనుభవమున్న టిఫిన్ మాస్టర్లు కావలెను. జీతం: 25,000/-. 94929 03574.

లేడీ కంప్యూటర్ ఆపరేటర్ (Excel) కావలెను. పార్ట్ టైం, శ్రీనగర్, గుంటూరు. ✆ 94416 19117.

ఎలక్ట్రిక్ స్కూటర్స్ షోరూం నందు పనిచేయుటకు ఐటిఐ/పాలిటెక్నిక్ చదివిన అభ్యర్థులు టెక్నీషియన్లు కావలెను. ✆ 82475 65336.

గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ ఆఫీసు నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన కంప్యూటర్ ఆపరేటర్ & ట్యాలీ ఆపరేటర్, ఆటోడ్రైవర్ కావలెను. 96423 62999, 97019 59960.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

సైట్ ఇంజనీర్లు కావలెను. అర్హత సివిల్ B.Tech కలిగి 2-3 సం॥లు వాటర్ సప్లై వర్క్స్ నందు అనుభవం కల్గి ఏలూరు, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాలో పనిచేయుటకు కావలెను. పూర్తి బయోడేను bramanjicontractor@gmail.com కు పంపగలరు. ✆ 7995557831.

గుంటూరు ఆడిటర్ ఆఫీస్ నందు పనిచేయుటకు CA ఇంటర్/B.Com చదివి, Tally అనుభవం ఉన్నవారు కావలెను. 94903 12452.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్ లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్ & ఇన్సూరెన్స్ మేనేజర్లు కావలెను. P/T. వర్క్‌ఫ్రం హోమ్ శాలరీ+ఇన్‌సెంటివ్+కమీషన్. ఆన్‌రోల్ జాబ్. నోఎగ్జామ్ స్త్రీ/పు. Ph: 99498 39400.

పొన్నూరులో ఇంటి పని వంటపని చేయుచు తోడుగా ఉండేందుకు 30 నుండి 50 సంవత్సరాలు లోపు మహిళా కావలెను. Ph: 94908 47261.

To Be Continued P.No: 16

నరసరావుపేట
• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

కొనసాగిన ఒప్పంద ఉద్యోగులు, కార్మికుల ఆందోళన

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే : రాజకీయ ఒత్తిడి కారణంగా తమను విధుల నుంచి తొలగించి రెండు నెలలుగా జీతాలు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పొరుగు సేవల ఇంజినీరింగ్ ఉద్యోగులు, కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఆందోళన శనివారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగంలో సుమారు 150 మంది ఉద్యోగులు ఉండగా.. 30 మందిని రెండు నెలలుగా విధుల్లోకి రావద్దని చెప్పి జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు.

దౌర్జన్యంగా నగదు వసూలు చేస్తే చర్యలు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే : హిజ్రాలు రాత్రివేళ జన సంచారం లేని ప్రదేశాలను ఆవాసంగా చేసుకుని ప్రజల నుంచి దౌర్జన్యంగా నగదు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒకటో పట్టణ సీఐ విజయ్ చరణ్ పేర్కొన్నారు. ఇటీవల వచ్చిన ఫిర్యాదుల మేరకు శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో పలువురు హిజ్రాలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండగలు, శుభకార్యాలు అంటూ దౌర్జన్యంగా అధిక నగదు వసూళ్లకు పాల్పడడం నేరమన్నారు. నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రతి హిజ్రా గుర్తింపు కార్డు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వంశీకృష్ణ, రైటర్ శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? గ్రామంలో మురుగునీరు ముందుకు వెళ్లకుండా కాలువల్లో నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి. - **కోటేశ్వరరావు, పెదకంచర్ల**

✔ ఇప్పటికే ఒకసారి దోమల నివారణకు మందు పిచికారి చేశాం. మురుగు నిల్వ లేకుండా చూస్తాం.
- **మోహన్‌చంద్, పంచాయతీ కార్యదర్శి**

? ఏడాది క్రితం విద్యుత్తు లైను తొలగించగా ఒక వీధి మొత్తం చీకట్లో ఉంటున్నాం. లైనుకు విద్యుత్తు సరఫరా పునరుద్ధరించండి. - **చాట్రగడ్డపాడు గ్రామస్థులు**

✔ లైన్‌మెన్‌ను పంపి పరిశీలించి వెంటనే సరఫరా పునరుద్ధరిస్తాం. - **రమణయ్య, సబ్ ఇంజినీరు, విద్యుత్తు శాఖ**
- వినుకొండ రూరల్, న్యూస్‌టుడే

సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో ఏఎంజీ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఏలూరు జిల్లా పెదవేగి ఏపీఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో 2 నుంచి 4 వరకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. దీనిలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరఫున అండర్- 19 విభాగంలో ఆడిన 10వ తరగతి చదువుతున్న చరణ్, డేసిక్, బాలికల విభాగంలో స్వాతి, లక్ష్మీప్రియ సత్తా చాటి జట్లు కాంస్య పతకాలు సాధించేలా కృషి చేశారు. పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ఏఎంజీ డైరెక్టర్ అరుణ్‌కుమార్ మహంతి, స్కూల్‌గేమ్స్ కార్యదర్శి నరసింహారావు, సహాయ కార్యదర్శి పద్మాకరరావు, జిల్లా సాఫ్ట్‌బాల్ కోచ్ కవి, హెచ్ఎం కృపాదానం అభినందించారు.

డీఈగా డీఈ అబ్దుల్ రహీం బాధ్యతల స్వీకరణ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పురపాలక సంఘ డీఈగా షేక్ అబ్దుల్ రహీం శనివారం బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరి కార్పొరేషన్ నుంచి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో డీఈగా పనిచేసిన వెంకటరమణ సత్తెనపల్లి వెళ్లారు. నూతన డీఈని తెదేపా రాష్ట్ర నాయకుడు కంచర్ల శ్రీనివాసరావు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధికి మీ సలహా ఇవ్వండి

స్వర్ణాంధ్ర 2047 పేరిట కార్యక్రమం
క్యూఆర్ కోడ్ స్కాన్‌తో ప్రజల సూచనల సేకరణ

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే

వికసిత్ భారత్ 2047కు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లుగా స్వర్ణాంధ్ర- 2047 దార్శనిక పత్రం విడుదలకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. నవంబరు 1న విడుదల చేసేందుకు చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రజల ఆలోచనలు, సలహాలు సేకరించేలా జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టింది. సచివాలయ కార్యదర్శులు ద్వారా మండలానికి 10 వేలమంది చొప్పున సలహాలు, సూచనలు సేకరిస్తారు. రాష్ట్రాభివృద్ధిలో ప్రజలను భాగస్వాముల్ని చేసే ఉద్దేశంతో ఈ సర్వే నిర్వహిస్తున్నారు. క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ ద్వారా ప్రతి ఒక్కరి వద్ద సమాచారం సేకరించనున్నారు. దీనిపై ఇప్పటికే కరపత్రాల పంపిణీ, సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు.


స్వర్ణాంధ్ర - 2047 గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ, డీఆర్వో

క్యూఆర్ కోడ్

లక్ష్యం ఇలా..

వేగవంతమైన పురోభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యంతో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేసి సంపద సృష్టి, సుస్థిర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల పెంపు, పేదరికం లేని సమాజం దిశగా అడుగులు వేసేందుకు శ్రీకారం చుట్టనున్నారు. సింపుల్ గవర్నమెంటు.. ఎఫెక్టివ్ గవర్నెన్స్ విధానంతో ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించడానికి అడుగులు వేస్తోంది. రాష్ట్ర యువతలో నైపుణ్యాలు పెంచి మెరుగైన ఉపాధి అవకాశాలు లభించే విధంగా స్వర్ణాంధ్ర- 2047 కార్యాచరణ చేస్తోంది.

ప్రక్రియ ప్రారంభం

రాష్ట్ర ప్రభుత్వం క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే స్వర్ణాంధ్ర 2047పై ప్రజల సలహాలు, ఆలోచనలు ప్రశ్నావళి రూపంగా కోరుతోంది. నరసరావుపేటలో ఇప్పటికే ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, సచివాలయ సిబ్బంది ఆయా వార్డుల్లో ఈ ప్రక్రియ ప్రారంభించారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే ఓటీపీ వస్తుంది. దాని ద్వారా సమాచార సేకరణకు రూపకల్పన చేశారు. ఓటీపీ ద్వారా సూచనలు, సలహాలు చెబితే ఇబ్బందులు తలెత్తవని అధికారులు పేర్కొంటున్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర నిర్మాణంలో ప్రజా భాగస్వామ్యం ద్వారా సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి పటిష్ఠ అభివృద్ధి ప్రణాళిక రూపొందించనున్నారు. దీని సాకారానికి ప్రభుత్వంతో సహా అందరి సమష్టి కృషి అవసరంగా పేర్కొంటున్నారు.

11 ప్రశ్నలతో సర్వే

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే సర్వేలో స్పందించిన వారి పేరు, చరవాణి నంబరు, జిల్లా, వయసు, లింగం, వృత్తి తెలుసుకుంటారు. తరువాత వచ్చే ప్రశ్నావళిలోని ఒక్కో ప్రశ్నకు సంబంధిత అంశాల్లో ఏది అవసరమని భావిస్తున్నారో తెలియజేయాలి. కీలక రంగాలు అంటూ ఏ నుంచి హెచ్ వరకు ఉండే వాటిలో ఏవైనా మూడింటిని ఎంపిక చేసుకోవచ్చు. జీవన ప్రమాణాలు, ఆర్థికాభివృద్ధి, సుస్థిర, పర్యావరణ అనుకూల వృద్ధి, భవిష్యత్తు నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలు, పాలన మెరుగు, మహిళా సాధికారత, రైతులు, బలహీన వర్గాల ఆకాంక్షలు, దేశంలో రాష్ట్రం నిర్వహించాల్సిన పాత్ర.. ఇలా 11 ప్రశ్నలు ఉంటాయి. సర్వేలో పాల్గొని ప్రజలు వారి అభిప్రాయాలను తెలియజేయాలని గ్రామాల్లో, పట్టణాల్లో గోడ పత్రికలు ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.

సిలిండర్‌కు రూ.వంద అదనంగా వసూలు

దసరా మామూలు ఇవ్వాలట

లబోదిబోమంటున్న మహిళలు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి నుంచి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ప్రకటించడంతో ఎక్కడ తమకు ఆదాయం రాదోనని సిలిండర్ డెలివరీ బాయ్స్ సిలిండర్‌కు రూ. 100 అదనంగా వసూలు చేస్తున్నారు. దీంతో మహిళలు లబోదిబోమంటున్నారు. ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తే డెలివరీ ఛార్జీ రాదని దసరా మామూలు పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారు. అదేమని అడిగితే ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని ఉప్పలపాడు, పెట్లూరివారిపాలెం, అచ్చమ్మపాలెం, యల్లమంద తదితర గ్రామాల్లో ఇలా వసూలు చేస్తున్నారు. ఉప్పలపాడులో ఓ వీధిలో గ్యాస్ బండ ఒకటి ఇచ్చినందుకు ఛార్జి రూ. 50 పోను అదనంగా రూ. 100 డిమాండ్ చేశారు. డెలివరీ పేరుతో అదనంగా వసూలు చేస్తున్నా మిన్నకుంటున్నామని, దసరా మామూలు పేరుతో మళ్లీ డబ్బులు ఇవ్వడం భారంగా మారిందని మహిళలు ఆందోళన చెందుతున్నారు. విషయాన్ని తహసీల్దార్ వేణుగోపాలరావు దృష్టికి తీసుకెళ్లగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కోలాహలంగా స్వాగత దినోత్సవం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : స్థానిక ఏఎంరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్వాగత దినోత్సవం, ముందస్తు విజయదశమి వేడుకలు కలిపి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ ఆటలు, కోలాటాల ప్రదర్శన, మహిషాసురమర్ధిని అభినయాలు ఆకట్టుకున్నాయి. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి, విభాగాధిపతులు పర్యవేక్షించారు.


బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

ఇలా ఉంటే వ్యాధులు రావా..?



మండలంలోని జాలలపాలెం ప్రధాన రోడ్డుపై మురుగు పారుతూ అపరిశుభ్రంగా ఉంది. రోడ్డు పక్క ఇంటి వారు మురుగు కాలువ పూడ్చడంతో ఆ నీరంతా రోడ్డు మీద నుంచి పారుతోంది. దారిన నడిచేవారు ఇబ్బంది పడుతున్నారు. వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఈవోపీఆర్డీ సుందరరెడ్డిని అడుగగా సిబ్బందిని పంపి కాలువ తీయిస్తామని తెలిపారు.
- వినుకొండ రూరల్, న్యూస్‌టుడే

నృసింహస్వామి ఆలయ నిర్మాణానికి శిలాపూజ

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : పట్టణంలోని శ్రీవీరాంజనేయ సహిత శ్రీయోగానంద లక్ష్మీ నృసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన శిలాపూజ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేశారు. అనంతరం రాతి నిర్మాణానికి సంబంధించిన శిలలకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అనంతరం శిల్పికి రూ.7 లక్షలు చెల్లించి పనులు ప్రారంభించాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో కమిటీ నేతలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న నిర్మాణ కమిటీ నేతలు, పెద్దలు

శక్తి స్వరూపిణీ నమోస్తుతే


చిలకలూరిపేట రాజ్యలక్ష్మి దేవిగా

దసరా నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ఘనంగా కొనసాగుతున్నాయి. గ్రామాలు, పట్టణాల్లోని అమ్మవారి ఆలయాల్లో శనివారం అమ్మవారిని వివిధ అలంకారాలు చేశారు. ఉదయం, సాయంత్రం వేళ భక్తులు పెద్దఎత్తున ఆలయాలకు వచ్చి అమ్మవారి రూపాలను దర్శించుకుని పూజలు చేస్తున్నారు. మండపాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. - న్యూస్‌టుడే, బృందం


వడ్లమూడివారిపాలెంలో..


చిలకలూరిపేట : ఆదిలక్ష్మిగా


చిలకలూరిపేట : కౌమారిగా


గంటావారిపాలెంలో అన్నపూర్ణదేవిగా


శావల్యాపురంలో అన్నపూర్ణదేవిగా


వైష్ణవిదేవిగా రొంపిచర్ల వాసవీ అమ్మవారు


విప్పర్లలో అన్నపూర్ణమ్మగా


జగన్నాత పీఠంలో రాధాదేవిగా


జడ్డావారిపాలెంలో అన్నపూర్ణాదేవిగా


విఠంరాజుపల్లిలో


పసుమర్రులో వైష్ణవి దేవిగా


నరసరావుపేట : పాతూరు భీమ లింగేశ్వరాలయంలో వైష్ణవిగా


నరసరావుపేట : చౌడేశ్వరిదేవి ఆలయంలో ప్రత్యేక అలంకరణ

సూత్రధారిని వదిలేస్తారా?

❖ గురుకుల పాఠశాలలో త్రిసభ్య కమిటీ విచారణపై విమర్శలు

యడ్లపాడు, న్యూస్‌టుడే: రూ. కోట్ల వ్యయంతో పాఠశాల భవన సముదాయం నిర్మించారు. నిర్వహణ లోపంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి అందించాలన్న ప్రభుత్వం లక్ష్యం నెరవేరటం లేదు. పర్యవేక్షించాల్సిన ప్రిన్సిపల్ విద్యార్థుల చదువును గాలికి వదలినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


గురుకుల పాఠశాల భవనం

❖ యడ్లపాడు మండలం బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల అక్రమాలకు అడ్డాగా మారింది. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంతో విద్యార్థులు చదువులో వెనుకబడ్డారు. ఉత్తీర్ణత శాతం తగ్గింది. ప్రశ్నించిన విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నారు. పాఠశాలలో 5 నుంచి 10 తరగతుల వరకు 460 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు చదువుకుంటున్నారు. పదో తరగతి విద్యార్థులు గత నెల 23న ప్రహరీ దూకి పరారయ్యారు. పోలీసులు విద్యార్థుల ఆచూకీ కనుగొని పాఠశాలకు తరలించారు. నరసరావుపేట డీఎస్పీ, గురుకుల పాఠశాలల జిల్లా కో- ఆర్డినేటర్ పద్మజ పాఠశాలకు వచ్చి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

❖ చదువు సరిగా చెప్పటం లేదని, మంచి ఆహారం, తాగునీరు ఇవ్వటం లేదని, మరుగుదొడ్లు కడిగిస్తున్నట్లు, ఆటలు ఆడించటం లేదని, కూర్చునే బల్లలు లేవని, ఫ్యాన్లు తిరగటం లేదని విద్యార్థులు ఆరోపించారు. తిట్టి కొడుతున్నట్లు వాపోయారు. అధికారుల తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించటం లేదని, ఏడాది క్రితం గడువు తీరిన రాగి పిండి వాడుతున్నటు, రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని గుర్తించారు.

❖ ఉపాధ్యాయులు అందరిని వేరే పాఠశాలకు బదిలీ చేస్తామని జిల్లా కో-ఆర్డినేటర్ పత్రికాముఖంగా ప్రకటించారు. ముగ్గురు ప్రిన్సిపాళ్లతో త్రిసభ్య కమిటీని నియమించారు. కమిటీ విచారణలో భాగంగా ఐదుగురు పార్ట్‌టైం ఉపాధ్యాయులను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

ఎమ్మెల్యే సందర్శనతో..

ఇటీవల ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాఠశాల సందర్శించారు. ప్రిన్సిపల్ హనుమంతరావు, వైస్ ప్రిన్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా స్థానికంగా నివసించటం లేదని గుర్తించారు. విద్యతో పాటు వసతులు అధ్వానంగా ఉన్నాయని విద్యార్థులు ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు. వసతి గృహం నిర్వహణకు అవసరమైన కూరగాయలు, పాలు తదితర సరకుల్లో నాణ్యత లేనివి, గడువు తీరినవి కొంటున్నట్లు విమర్శిస్తున్నారు. వసతి గృహంలో వంట చేసిన అనంతరం లభించే కుడితి నీటిని పశు పోషకులకు అమ్మి నెలకు రూ.6 వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి సరకులు కొనేందుకు రూ.47 ఖర్చు చేస్తుండగా, ఒక్కో విద్యార్థి ద్వారా సుమారు రూ. 25 జేబులో వేసుకుంటున్నట్లు ఓ ఉపాధ్యాయుడు వెల్లడించారు. ప్రధాన సూత్రధారిని వదలి అక్రమాలకు అడ్డుగా ఉన్న ఉపాధ్యాయులను ఉద్యోగాల నుంచి తొలగించారని విమర్శిస్తున్నారు. దీనిపై గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్‌ను పద్మజను అడుగగా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు తాము విచారణ చేసినట్లు చెప్పారు.

దిగువ భూములకు సాగునీరు అందించే బాధ్యత లేదా?



పెరుమాళ్లపల్లి మేజరు కాల్వకట్టపై ప్రదర్శన నిర్వహిస్తున్న రైతు సంఘ నాయకులు

ఈపూరు, న్యూస్‌టుడే : అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల ఉదాసీనత కారణంగా దిగువ భూములకు సక్రమంగా సాగునీరు అందడం లేదని రాష్ట్ర రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేకూరి సురేష్ రాజా అన్నారు. మండలంలో పెరుమాళ్లపల్లి మేజరు కాల్వపై రైతులు ఎదుర్కొంటున్న నాచు సమస్యను శనివారం రైతు సంఘ, సీఐటీయూ నాయకులు పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. వేసవిలో పూడిక తొలగిస్తే కాల్వల్లో నాచు సమస్య వచ్చేది కాదని ఎన్నెస్పీ అధికారులను ప్రశ్నించారు. తాము పనులకు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపామని, నిధులు మంజూరు కాని కారణంగా పనులు చేపట్టలేక పోయామని వారు తెలిపారు. కాల్వలో దట్టంగా నాచు పెరిగిన కారణంగా దిగువ భూములకు నీళ్లు చేరక పైర్లు ఎండుముఖం పడుతున్నాయని, ప్రభుత్వం స్పందించి నాచు తొలగించి రైతులకు సజావుగా సాగునీరు ఇవ్వాలని కోరారు. లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ముని వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ, సత్యనారాయణ, రామాంజినేయులు, పెనుమాల వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు హనుమంతరెడ్డి, వెంకటప్పయ్య పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : చిలకలూరిపేట- నరసరావుపేట మార్గంలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బానాయుడు తెలిపారు. మండలంలోని లింగంగుంట్ల, కావూరు గ్రామాల పరిధిలో శనివారం ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద సీఐతో పాటు ఎస్సై అనిల్‌కుమార్ వీటిని ఏర్పాటు చేయించారు. చిలకలూరిపేట నుంచి నరసరావుపేట వెళ్లే రహదారికి ఇరువైపులా మార్జిన్లు సక్రమంగా లేక వాహనాల చోదకులు అతి వేగంగా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఐ సూచించారు.



లింగంగుంట్ల కూడలి వద్ద ఏర్పాటు చేసిన బోర్డు వద్ద సీఐ సుబ్బానాయుడు, ఎస్సై అనిల్

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

యడ్లపాడు, న్యూస్‌టుడే : పెదనందిపాడు మండలం అన్నవరానికి చెందిన నంగినేని సందీప్, అతడి పెదనాన్న సంగినేని రోశయ్య వ్యక్తిగత పనులపై శనివారం జాతీయ రహదారిపై కారులో చిలకలూరిపేట వైపు వెళ్తున్నారు. తిమ్మాపురం సమీపంలో నూతన బైపాస్ రహదారి నిర్మించే ప్రాంతం వద్ద స్పీడ్ బ్రేకర్లు ఉండటంతో కారు వేగం తగ్గింది. దీంతో వెనుక నుంచి వస్తున్న లారీ వేగాన్ని అదుపు చేయలేక కారును ఢీకొట్టింది. ప్రమాదంలో రోశయ్య గాయపడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

రొంపిచర్ల, న్యూస్‌టుడే : ఉపాధి నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని సర్పంచి టి. జయమ్మ అన్నారు. రొంపిచర్ల గ్రామ సచివాలయంలో శనివారం ఉపాధి నిధుల వినియోగం, కొత్త పనుల గుర్తింపుపై గ్రామసభ నిర్వహించారు. ఏపీవో కోట ప్రసాదు గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు, రానున్న ఆర్థిక సంవత్సరంలో చేపట్టడానికి గుర్తించిన పనుల వివరాలు తెలిపారు. ఉప సర్పంచి చక్రారెడ్డి, పీఎస్ నాగేశ్వరరావు, మండలపు రామారావు, కల్లి మల్లారెడ్డి పాల్గొన్నారు.

8న మెగా ఉద్యోగమేళా

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే : విఠంరాజుపల్లిలోని ఐటీఐ కళాశాలలో 8న ఉదయం 9 గంటలకు మెగా ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ వెంకట్ తెలిపారు. 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు గల నిరుద్యోగులు వివరాల పత్రం, ఆధార్ కార్డు, 10, ఐటీఐ, ఇతర విద్యార్హతల జాబితాలు, బ్యాంకు ఖాతా నకలు, పాస్‌పోర్టు ఫొటో తీసుకురావాలన్నారు. ఐటీఐ (ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్స్, డీజిల్ మెకానిక్, ప్లంబర్, ట్రేడ్స్) పూర్తి చేసినవారు హాజరు కావచ్చని ఆయన సూచించారు.

నేడు పట్టభద్రుల సమావేశం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : తెదేపా ఆధ్వర్యంలో ఆదివారం పట్టభద్రుల సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు. స్థానిక జమీందార్ ఫంక్షన్‌హాల్‌లో మధ్యాహ్నం 3 గంటలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటి రాజేంద్రప్రసాద్ దీనికి హాజరవుతారని, పట్టభద్రులు హాజరు కావాలని కోరారు.

అవార్డు గ్రహీతలకు సత్కారం

వినుకొండ : వివిధ పోటీల్లో అవార్డులు అందుకున్న పట్టణానికి చెందిన ఇద్దరిని శనివారం వినుకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం సత్కరించింది. చిత్రకళలో బొడ్డుచర్ల ప్రసాద్, ఫొటోగ్రఫీలో కేసానుపల్లి సుబ్బారావు వివిధ సంస్థల నుంచి ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు అందుకున్నారు. స్థానిక ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి నైపుణ్యాలను ప్రశంసించారు.

శాంతి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే : విఠంరాజుపల్లిలోని శాంతి ఆశ్రమం వద్ద అఖండజ్యోతి ప్రదాత హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో దేవీ శరన్నవ రాత్రుల్లో మూడోరోజు రాజశ్యామల యాగం కొనసాగింది. గురూజీ చేతుల మీదుగా కుంకుమ పూజ, నవగ్రహ మండపారాధన, 108 శ్రీచక్ర కలశ స్థాపన, అమ్మవారికి పూజలు నిర్వహించారు. గురూజీ శిష్యులు శివునికి, శివలింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు పాల్గొన్నారు. మండపంలో ఏర్పాటు చేసిన శివుని విగ్రహంతో పాటు 108 కలశాలు ఆకట్టుకుంటున్నాయి.


శివునికి పూజలు చేస్తున్న గురూజీ శిష్యులు, భక్తులు


వివిధ దేవతల వేషధారణలో చిన్నారులు

పాఠశాలలో దసరా ఉత్సవాలు

కనమర్లపూడి (శావల్యాపురం), న్యూస్‌టుడే : మండలంలోని కనమర్లపూడి వద్ద గల సంసిద్ పాఠశాలలో దసరా ఉత్సవాలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు నాగ సురేష్ తెలిపారు. తెలుగు సంస్కృతి ప్రతిబింబిచేలా విద్యార్థులు వివిధ దేవతల వేషాలు ధరించి ప్రదర్శనలు చేసినట్లు చెప్పారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మలను ఏర్పాటు చేసి ఆడి పాడినట్లు వెల్లడించారు. క్యాంపస్ మేనేజరు బాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి

•సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

పక్కా గృహాలకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: గతంలో నిర్మించిన పక్కా గృహాల పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం సత్వరమే విడుదల చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ కోరారు. సత్తెనపల్లి మండలం కందులవారిపాలెంలో శనివారం జరిగిన మహాసభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను, అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలన్నారు. కందులవారిపాలెం-రెంటపాళ్ల మార్గంలో చప్టా స్థానంలో వంతెన నిర్మించాలన్నారు. గ్రామానికి బస్సు సౌకర్యం మెరుగు పరచాలన్నారు. తొలుత పార్టీ జెండా ఆవిష్కరించారు. శాఖ కార్యదర్శిగా చలువాది లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పార్టీ కార్యదర్శి పెండ్యాల మహేష్, మొక్కపాటి నరసింహారావు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎమ్మెల్యే

పెదకూరపాడు, న్యూస్‌టుడే: వరదలో చిక్కుకొని మృత్యువాత పడిన గోపినాయక్ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చెప్పారు. శనివారం గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో భూక్యా గోపినాయక్ కుటుంబ సభ్యులకు రూ. 5లక్షల ప్రభుత్వ పరిహారాన్ని అందించారు. అచ్చంపేట తహసీల్దారు శ్రీనివాసరావు, వీఆర్వో ఆదిలక్ష్మి, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, బత్తుల శ్రీనివాసరావు, మాజీ సర్పంచి బాలునాయక్, అనుమోలు వెంకటేశ్వరరావు ఉన్నారు.



గోపినాయక్ సతీమణి ప్రమీలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
మాచర్ల గ్రామీణ: 80085 73181 గురజాల: 80085 7 3176

? అంచులవారిపాలెం నుంచి గుంటూరు-మాచర్ల రహదారిపైకి వెళ్లే మార్గంలో అనుపాలెం వాసులు బహిర్భూమికి వెళ్తుండటంతో దుర్వాసన వెలువడుతోంది. **- నరసింహారావు, అంచులవారిపాలెం**

✔ మరుగుదొడ్లు వినియోగించాలని పంచాయతీ కార్యదర్శి ద్వారా గ్రామస్థులకు అవగాహన కల్పిస్తాం.
- ముక్కంటి, ఈవోపీఆర్డీ, రాజుపాలెం

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

కారంపూడి, న్యూస్‌టుడే: కారంపూడిలోని సుద్దగుంతల కాలనీలో శనివారం కనకదుర్గ అమ్మవారు, పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేశారు. అంజయ్య, రాము, నాగేశ్వరరావు, పుల్లయ్య, సురేష్, సైదారావు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహం

ఆర్టీసీ ఛైర్మన్‌కు ఎమ్మెల్యే యరపతినేని అభినందనలు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ విజయవాడలోని ఆర్టీసీ భవన్‌లో శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొనకళ్లను ఎమ్మెల్యే యరపతినేని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి ఛైర్మన్ నూకసాని బాలాజీకి అభినందనలు తెలిపారు. విజయవాడలోని ఆటోనగర్‌లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి ఛైర్మన్‌గా బాలాజీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణను మంగళగిరిలో కలిసి అభినందనలు తెలిపారు.

బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలి

అమరావతి: పంట నష్టపోయిన రైతులకు పూర్తిగా పరిహారం అందలేని నష్టపోయిన ప్రతి ఒక్కరైతుకు పరిహారం అందించాలని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. వరద ముంపునకు గురైన యండ్రాయి, నరుకుళ్లపాడు, చావపాడు, పెదమద్దూరు, వైకుంఠపురం, అమరావతి గ్రామాల్లో ఆయన సీపీఎం నేతలతో కలిసి శనివారం పర్యటించారు. వ్యవసాయాధికారులు వాగుల వెంబడి ఉన్న భూములను మాత్రమే పంట నష్టం కింద నమోదు చేశారని, అవి కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకోలేదన్నారు. దీంతో రైతులు పంట నష్టం జరిగినా పరిహారం అందక నష్టపోతున్నారన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి కౌలు రైతులను కూడా గుర్తించి పరిహారం అందించాలని కోరారు. సూరిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ కార్మికుల సమ్మె

దాచేపల్లి: నగర పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు కొందరిని అర్ధంతరంగా తొలగించి వారి స్థానంలో కొత్త వారిని నియమించినందుకు శనివారం మెరుపు సమ్మెకు దిగారు. వీరికి ఇండిపెండెంట్ కౌన్సిలర్ షరీఫ్, సీఐటీయూ నేతలు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షరీఫ్, సీఐటీయూ నేత ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికులను అర్ధంతరంగా విధుల నుంచి తొలగించారు. కౌన్సిల్ తీర్మానం లేకుండా, కౌన్సిల్ సభ్యుల అనుమతి లేకుండా తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కమిషనర్‌కు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకునేదాక సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. మున్సిపల్ కార్మికుల జిల్లా కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, సీఐటీయూ నేతలు, కార్మికులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కార్మికులు

శాంతియుత వాతావరణానికి సహకరించండి

అమరావతి: పల్లెల్లో కక్షలు కార్పణ్యాలు వదిలి శాంతియుత వాతావరణం ఉండేలా సహకరించాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతురావు అన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని ఉంగుటూరులో పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ

వెలగని విద్యుత్తు దీపాలు



మండాది వద్ద జాతీయ రహదారిపై వెలగని విద్యుత్తు దీపాలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి మండలంలోని దావుపల్లి తండా నుంచి నాగార్జునసాగర్ వరకు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. విద్యుత్తు బిల్లులు చెల్లించకపోవడంతో సరాఫరా నిలిపేశామని అధికారులు చెబుతున్నారు. రహదారి నిర్మాణం తర్వాత రెండునెలలు గడవకముందే విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. జిల్లా జాతీయ రహదారుల అధికారి ప్రకాశ్ మాట్లాడుతూ పంచాయతీ అధికారులకు ఆ విద్యుత్తు దీపాల నిర్వహణ చూడాలని జిల్లా డీపీవో కార్యాలయంలో వినతిపత్రాలు అందించామని తెలిపారు. దీనిపై పంచాయతీ అధికారులు మాట్లాడుతూ మాకు ఎటువంటి సమాచారం లేదన్నారు.

గుత్తేదారును సత్కరించిన డీఈపై విమర్శలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : పురపాలక సంఘ నూతన డీఈగా బాధ్యతలు స్వీకరించిన తోట వెంకటరమణ స్థానిక గుత్తేదారు, తెలుగుదేశం పార్టీ నేత దరువూరి నాగేశ్వరరావును ఆయన గృహంలో కలసి సత్కరించడంపై జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకటసాంబశివరావు విమర్శలు చేశారు. ఒక ప్రభుత్వ అధికారి ప్రజాప్రతినిధిని మర్యాదపూర్వకంగా కలవడం సర్వసాధారణమని, ఒక ప్రభుత్వ అధికారి ఓ గుత్తేదారుకు శాలువా కప్పి సన్మానించే దుస్థితి ఊహించలేదని వెంకటసాంబశివరావు సామాజిక మాధ్యమాల్లో శనివారం పోస్టు చేశారు.

కరుణామూర్తి.. అన్నపూర్ణేశ్వరి



మాచర్లలో అన్నపూర్ణగా వాసవీమాత | దుర్గిలో అన్నపూర్ణగా దుర్గామాత | పిడుగురాళ్లలో అమ్మవారి అలంకరణ | కనకదుర్గమ్మ | మాచవరం: సంతాన లక్ష్మీదేవిగా వాసవీమాత | మాచవరం: గాయత్రీదేవిగా భ్రమరాంబ అమ్మవారు | పాతపాటేశ్వరి ఆలయంలో అన్నపూర్ణదేవిగా | దాచేపల్లి: అలంకరణలో దుర్గామాత | గురజాలలో సరస్వతిదేవిగా.. | క్రోసూరు కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో గాయత్రీదేవిగా



సత్తెనపల్లిలో కుంకుమార్చన



క్రోసూరు శ్రీషిర్డీసాయిబాబా మహిళా కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పూజలు

న్యూస్‌టుడే, బృందం: దసరా శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. కుంకుమ పూజలు, విశేష అలంకరణలు చేస్తున్నారు. ఆకలిదప్పులుతీర్చే అన్నపూర్ణేశ్వరి..పాహిమాం అంటూ భక్తులు పూజలు నిర్వహించారు.



చెన్నాయపాలెంలో అన్నపూర్ణ దేవిగా



సత్తెనపల్లి మండలం కొమెరపూడిలో అన్నపూర్ణాదేవిగా..



పెదమక్కెనలో గాయత్రీదేవిగా..



నర్సింగపాడులో అన్నపూర్ణ



అచ్చంపేట: శ్రీవాసవీ మాత ఆలయంలో.. | బెల్లంకొండలో మహాలక్ష్మి అమ్మవారు | గాయత్రీ అలంకరణలో బాలచాముండికా | పెదకూరపాడు: బొమ్మలగుడి సెంటర్‌లో అన్నపూర్ణదేవిగా | త్రిశక్తి దుర్గాపీఠంలో గాయత్రీదేవిగా | శ్రీనీలంపాటి లక్ష్మి అమ్మవారు | వడ్డవల్లి బొడ్రాయి సెంటర్ వద్ద.. | సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో.. | ఆకులగణపవరంలో అన్నపూర్ణాదేవిగా

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీ కమిషనర్ వేణుబాబు చెప్పారు. శనివారం పంప్‌హౌస్, నీరు నిల్వ ఉండే క్వారీని ఛైర్మన్ పోలూరి నరసింహారావుతో కలిసి ఆయన పరిశీలించారు. కుడికాలువ నుంచి క్వారీలోకి వస్తున్న నీటిని, పంప్‌హౌస్ పనితీరును తెలుసుకున్నారు.

గోవులకు టీకాలు

దుర్గి, న్యూస్‌టుడే: శ్రీనిదానంపాటి అమ్మవారి దేవాలయంలో ఉన్న 150 గోవులకు శనివారం దుర్గి పశువైద్యశాల ఆధ్వర్యంలో ముద్దచర్మ వ్యాధి సోకకుండా డాక్టర్ దైద దిలీప్, సిబ్బంది టీకాలు వేశారు. అన్నిగ్రామాల్లో తెల్ల పశువులకు సిబ్బంది టీకాలు వేస్తున్నట్లు చెప్పారు.

రెండురాష్ట్రాల స్థాయి చెస్ పోటీలు నేడు

మాచర్ల : ఈనెల 6న ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల స్థాయి చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు పల్నాడు అకాడమీ చెస్ కోచ్ కిరణ్ తెలిపారు. పట్టణంలోని కిడ్స్ పాఠశాల ఆవరణలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

అచ్చంపేట: అచ్చంపేట ఎంపీడీవోగా కోయ శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యవర్గం

విజయపురిసౌత్: విజయపురిసౌత్‌లో శ్రీకనకదుర్గా ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నిక శనివారం నిర్వహించారు. ఎన్నికల అధికారి బి.రాజేష్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షునిగా మైలపల్లి అప్పలరాజు, ఉపాధ్యక్షునిగా ఎరిపల్లి నరసింహులు, కార్యదర్శిగా చెల్లూరి దేవుడు, కార్యవర్గ సభ్యులుగా చేపల భూలోక, చోడిపల్లి సింహాద్రి, యజ్జల అప్పారావు, చేపల బంగారు చిట్టి, సురాడా నాగేశ్వరరావు, చెల్లూరి రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నకరికల్లు, న్యూస్‌టుడే: మండలంలోని చల్లగుండ్ల లోని శ్రీరామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం, చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్, సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం శంకుస్థాపన చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలుపు కోసం అందరూ పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో హరిష్, సాగి శీను, తహసీల్దార్ పుల్లారావు తదితరులున్నారు.



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కన్నా



వరి పైరు పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: పంటల సమగ్ర యాజమాన్యం, సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు, లాభసాటి వ్యవసాయం సాధ్యమని శాస్త్రవేత్తలు శివకుమారి, ప్రవీణ్, వెంకట్రాములు అన్నారు. జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని నార్నెపాడులో శనివారం నిర్వహించిన రైతుశిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. పత్తిలో గులాబీ రంగు ఉద్ధృతి తగ్గించేందుకు లింగాకర్షక బుట్టలు వాడాలన్నారు. తెల్లదోమల నివారణకు పసుపు రంగు అట్టలు వాడాలని చెప్పారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా బయో ఎరువులు వాడాలని సూచించారు. వరిలో కొత్త వంగడాల మిని కిట్‌లు పంపిణీ చేశారు. వ్యవసాయాధికారి అరుణ, వీఏఏ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఓబన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు శనివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి భూమిపూజ నిర్వహించారు. పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ సమీపంలో ఓబన్న విగ్రహాన్ని వడియరాజుల సంఘం ప్రతినిధులు ఏర్పాటు చేయనున్న క్రమంలో భూమిపూజ చేశారు. మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, దుర్గారావు, కేశవరెడ్డి, చినవెంకట్రామిరెడ్డి, విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అనంతరాములు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

అభ్యసన తక్కువ.. ఆటలు ఎక్కువ!


✤ ట్యాబ్‌లతో పిల్లలు తప్పుదోవ
✤ తల్లిదండ్రుల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు

న్యూస్‌టుడే, సత్తెనపల్లి

సత్తెనపల్లిలోని పాతబస్టాండ్‌లో ఓ ప్రైవేట్ పాఠశాల ఉన్న వీధి బజారులో సాయంత్రమైతే పదిమంది చిన్నారులు ఇంటి అరుగులపై చేరుతారు. వారి చేతుల్లో ట్యాబ్‌లు ఉంటాయి. బడిలో చదువుకుంది పునశ్చరణ చేస్తున్నారని వారిని చూసి అనుకుంటే తప్పులో కాలేసినట్లే. అందరూ ట్యాబ్‌ల్లో ఆటలతో బిజీబిజీగా ఉంటారు. అదేంటని పిల్లల్ని కదిలిస్తే ట్యాబ్‌లు ఇచ్చింది ఆడుకోవడానికేగా అనే సమాధానం వస్తోంది.

✤ పల్నాడులో కీలక మండలంలో ఎంఈవోగా పనిచేస్తున్న అధికారి తన సొంతూరుకు వెళ్లారు. పిల్లల చదువులపై వారి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న క్రమంలో ట్యాబ్‌ల ప్రస్తావన వచ్చింది. చరవాణులతోనే పిల్లలు చదువుపై సరిగ్గా ఏకాగ్రత చూపించట్లేదని భావిస్తుంటే ట్యాబ్‌లు చేతికందిన తరువాత పాడైపోయారని వారిని ఎలా కట్టడి చేయాలని ఎంఈవోను తల్లిదండ్రులు ప్రశ్నించారు. దీంతో ఆశ్చర్యపోవడం ఆయన వంతైంది. ఎందుకైనా మంచిదని కొందరు పిల్లల్ని పిలిచి ట్యాబ్‌లో ఏయే పాఠాలు చదువుతారు.. చూస్తారని ప్రశ్నించగా అభ్యసనకంటే ఆటలకే వారు ప్రాధాన్యమిస్తున్నారని వెల్లడైంది.

పాఠశాలల సందర్శనకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెళ్తున్న సమయంలో తల్లిదండ్రుల నుంచి ట్యాబ్‌లపై ఫిర్యాదులు వస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో సాంకేతిక విద్య పేరుతో కొన్ని కంపెనీలకు మేలు చేసేలా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ట్యాబ్‌లతో బోధనపై ఉపాధ్యాయులకు సరైన శిక్షణ ఇవ్వలేదు. ట్యాబ్‌లను బడుల్లోని డిజిటల్ తెరలకు అనుసంధానం చేసే చర్యలు చేపట్టలేదు. ట్యాబ్‌ల్లోకి పిల్లల కంట పడకూడని వాటిని అడ్డుకునే చర్యలు తీసుకోలేదు. దీంతో ట్యాబ్‌లతో ఆశించిన ఫలితం రాకపోగా పిల్లలు పాడైపోతున్నారని తల్లిదండ్రులు గురువులకు ఫిర్యాదులు చేస్తున్నారు.



తరగతి గదిలో ట్యాబ్‌లతో విద్యార్థులు



ట్యాబ్‌లతో ఆటల్లో బాలలు

ఆశించింది ఒకటి.. జరిగింది మరొకటి..

బోధనలో సాంకేతికతతో సులభతర అభ్యసన.. వర్చువల్ విధానం అభ్యసన.. సెలవు దినాలు, వేరే ఊరికి వెళ్లిన సమయంలోనూ పాఠ్యాంశాల్ని నేర్చుకోవచ్చనే ఆలోచనతో 2022-23 విద్యా సంవత్సరంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లలో చాలావరకు సక్రమ వినియోగానికి నోచుకోలేదు. అభ్యసనకు బదులు ఆటలకు విద్యార్థులు ప్రాధాన్యమిస్తున్నారు. చాలామంది పిల్లలు బడులకు కూడా ట్యాబ్‌లను తీసుకురావట్లేదు. దీంతో వారు ట్యాబ్‌లతో ఏం చూస్తున్నారో.. ఏం చదువుతున్నారో అర్థంకాని పరిస్థితి ఉంది.

✤ 2022-23 విద్యా సంవత్సరంలో 23 వేల మందికి, గత విద్యా సంవత్సరంలో సుమారు 19 వేల మందికి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ప్రస్తుతం తొమ్మిది, పదో తరగతి చదువుతున్న విద్యార్థుల వద్ద అవి ఉన్నాయి. తొమ్మిదో తరగతి చదువుతున్న వారి వద్ద 60 శాతం మేరకు వినియోగంలో ఉండగా పదో తరగతి చదువుతున్న వారిలో సగం మందికి అందజేసిన ట్యాబ్‌లు పాడైపోయాయి. విద్యతో సంబంధంలేని అంశాలకే వారు ప్రాధాన్యత ఇవ్వడమే కారణం. ట్యాబ్‌ల్లో బైజూస్ కంటెంట్‌ను నిక్షిప్తం చేసినప్పటికి విద్యార్థులు వాటిలో సినిమాలు, పాటలు, ఇతర వీడియో ఆటలను ఇంటర్నెట్ కేంద్రాల ద్వారా డౌన్‌లోడ్ చేయించుకుని వ్యక్తిగతంగా వాడుకుంటున్నారు. ట్యాబ్‌లతో ఎక్కువ సమయం గడుపుతూ పిల్లలు పాడైపోతున్నారనే ఫిర్యాదులు తల్లిదండ్రుల నుంచి ఉపాధ్యాయులకు వెళ్లాయి. బైజూస్ కంటెంట్ కాకుండా వేరే ఏదైనా డౌన్‌లోడ్ చేసుకోవాలంటే ఓటీపీ వచ్చేవిధంగా సాఫ్ట్‌వేర్ మార్చినా వాటిని వేరే వాటికే వాడుతున్నట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. రోజూ ఒక పాఠ్యాంశాన్ని ట్యాబ్ ద్వారా బోధన చేయాలని చెబుతున్నా సిలబస్ పూర్తిపైనే గురువులు దృష్టి పెట్టే పరిస్థితి ఉంది. దీనికితోడు 20 నుంచి 30 శాతం మంది విద్యార్థులే బడులకు ట్యాబ్‌లను తెస్తున్నారు. విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లన్ని పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ అధికారులు చెప్పారు.



అధికారికి సత్కారం అచ్చంపేట మేజరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి బదిలీ అయిన సుబ్బారావును సత్కరించిన పంచాయతీ సిబ్బంది **- న్యూస్‌టుడే, అచ్చంపేట**

'సిట్'తో వైకాపా పెద్దల గుండెల్లో రైళ్లు

సత్తెనపల్లి: తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంలో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్‌తో వైకాపా పెద్దల అవినీతి, అక్రమాలు బయటకు రానున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని తెదేపా ప్రజావేదికలో శనివారం ఆయన మాట్లాడారు. సిట్‌పై జగన్ వ్యాఖ్యలు చౌకబారుగా ఉన్నాయన్నారు.

న్యాయస్థానాలపై నమ్మకం లేని వ్యక్తి జగన్ : కొమ్మాలపాటి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : న్యాయస్థానాల తీర్పులు తనకు అనుకూలంగా ఉంటే ఒక మాట, వ్యతిరేకంగా ఉంటే మరోమాట మాట్లాడడం మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పరిపాటిగా మారిందని తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సుప్రీంకోర్టులో లడ్డూ సంబంధించిన విచారణ సందర్భంలో కల్తీ జరిగిందని మీడియాకు చెబుతారని వ్యాఖ్యానించిన సందర్భంలో చంద్రబాబుకు కోర్టులంటే గౌరవం లేదని వ్యాఖ్యానించిన జగన్, అదే న్యాయస్థానం స్వతంత్ర విచారణ చేయించాలని ఇచ్చిన ఆదేశాలపై సిట్ లేదు.. బుట్టు లేదు అని చెప్పారన్నారు. జగన్‌కు ధైర్యం ఉంటే చంద్రబాబు స్వాగతించినట్లుగానే విచారణను ఆహ్వానించాలని డిమాండ్ చేశారు.

వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీవీపీ ఆసుపత్రుల జిల్లా సమన్వయకర్త డాక్టర్ బీవీ రంగారావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో శనివారం ఆయన తనిఖీలు నిర్వహించారు. వార్డుల్లో తిరిగి ఆసుపత్రిలో అందుతున్న సేవలపై రోగులను ఆరా తీశారు. ఆసుపత్రిలోని అన్నిరకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ఇక్కడ లేని ఒకటి, రెండు పరీక్షలే బయటకు పంపిస్తున్నట్లు డీసీ చెప్పారు. జ్వరాలతో బాధపడుతున్న వారితో మాట్లాడారు. జ్వరాలన్నీ డెంగీ కేసులు కావని, సాధారణ జ్వరాలతోనే ఎక్కువ మంది చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. రోగులకు పౌష్టికాహారం అందించాలని చెప్పారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు, వైద్యులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ న్యాయ సలహాదారునిగా 'నర్రా'

సాతులూరు (నాదెండ్ల), న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం న్యాయ సలహాదారునిగా నాదెండ్ల మండలం సాతులూరు గ్రామస్థుడు, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు నియమితులయ్యారు. వైస్ ఛాన్సలర్ గంగాధరరావు ఆదేశం మేరకు రిజిస్ట్రార్ జి.సింహాచలం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

176కు చేరిన మద్యం దరఖాస్తులు

నరసరావుపేట టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రైవేటు మద్యం దుకాణాల నిర్వహణకు శనివారం సాయంత్రానికి దాఖలైన దరఖాస్తుల సంఖ్య 176కు చేరింది. పూర్తిగా ఆన్‌లైన్‌లోనే ఇప్పటి వరకు దరఖాస్తు చేస్తున్నారు. ఈ విషయాన్ని అబ్కారీ శాఖ జిల్లా అధికారి (ఈఎస్) మణికంఠ తెలిపారు.

రైతు భరోసా.. నిర్మాణాల్లో నిరాశ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే

- పూర్తికాని నిర్మాణాలు
- అద్దె భవనాల్లో కార్యాలయాలు

రైతులతో కూడిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేయకుండా వాటికి సమాంతరంగా గత వైకాపా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) ప్రస్తుతం రైతు సేవా కేంద్రాల (ఆర్‌ఎస్‌కే) నిర్మాణం అరకొరగా ఉంది. అన్నదాతల ముంగిటకే వ్యవసాయ సేవలు అందించేందుకు వీటిని నిర్మిస్తున్నామని వైకాపా ప్రభుత్వం చెప్పినా క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చలేదు. భవన నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయక రైతులకు భరోసా కల్పించలేక పోయారని పలువురు వాపోతున్నారు. రెండున్నరేళ్ల క్రితం నిర్మాణాలు ప్రారంభించినా చాలాచోట్ల నత్తనడకన కొనసాగాయి. మరోవైపు, గ్రామాల్లో రాయితీపై ఎరువులు, విత్తనాలు ఇవ్వడం, ధాన్యం కొనుగోళ్లు తదితర కీలక బాధ్యతలను ఆర్బీకేలకు అప్పగించారు. వినుకొండ నియోజకవర్గంలో పలు చోట్ల నిర్మాణాలు పూర్తిగా చేయలేదు. కానీ వాటి కార్యకలాపాలను అద్దె భవనాలు, లేదా గ్రామ సచివాలయాలు, ఇతర ప్రభుత్వ భవనాల్లోనే చాలీచాలని వసతుల మధ్య కొనసాగిస్తున్నారు. గోకనకొండ, ఏనుగుపాలెం సచివాలయాల పరిధిలో నిర్మిస్తున్న భవనాలను అధికారులు అందుబాటులోకి తేలేదు.


ఏనుగుపాలెంలో నిర్మాణంలో ఉన్న రైతు సేవా కేంద్రం

❖ ప్రభుత్వం ఒక్కొక్క ఆర్బీకేకు రూ.21.80 లక్షలు వెచ్చించినా నిర్మాణాలు పూర్తి చేయలేక పోయారు. తొలుత వీటి పనులు శరవేగంగా చేసినా ఏడాదిన్నరగా నెమ్మదించాయి. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో నిర్మాణాలు పూర్తి కావాల్సి ఉంది. నాలుగు చోట్ల స్థలాల సమస్యతో నేటికీ పునాదులు కూడా తీయలేదు. దీంతో గోకనకొండ రైతులకు సేవలు సచివాలయంలో, ఏనుగుపాలెంలో అద్దె భవనంలో అందిస్తున్నారు. ఇలా నియోజకవర్గంలో చాలాచోట్ల ఇదే పరిస్థితి. ఇప్పటికైనా కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రైతు సేవా కేంద్రాలు పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకు రావాలని అన్నదాతలు కోరుతున్నారు.


గోకనకొండలో అసంపూర్తిగా..

హత్యకేసులో ఆరేళ్ల నుంచి పరారీలో ఉన్న నిందితుడి అరెస్టు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: హత్య కేసులో ఆరేళ్ల నుంచి పరారీలో ఉన్న నిందితుడిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. 2014లో కొండమోడు సమీపంలో వెరిమాత విగ్రహం వద్ద నాగేంద్ర శ్రీనుని మాచవరం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన కొచ్చెర్ల అశోక్ పెట్రోలు పోసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆ కేసులో అతను రెండేళ్ల పాటు కోర్టుకు హాజరయ్యారు. తరువాత కోర్టు వాయిదాలకు హాజరు కాకపోవటంతో అరెస్టు వారెంటు ఆరేళ్ల క్రితం ఇచ్చారు. ఈ నేపథ్యంలో పిడుగురాళ్లలో అనుమానాస్పదస్థితిలో తిరుగుతుంటే అశోక్‌ను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ వెంకట్రావు చెప్పారు. అతనిని గుంటూరులోని ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి వద్ద హాజరు పరిచినట్లు ఆయన వెల్లడించారు.

సేవకు కదిలారు

- విదేశాల్లో చదువు.. గ్రామాల్లో చేయూత
- రిషీ బృందం స్ఫూర్తి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే


విద్యార్థులు తయారు చేసిన నమూనాతో రిషీ బృంద సభ్యులు

వారంతా విదేశాల్లో చదువుతున్నారు... ఒక్కొక్కరికి ఒక్కో నేపథ్యమున్న బృందంగా ఏర్పడి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బాధ్యతగా సహకారం అందించాలని ముందుకు వచ్చారు. రిషీ (రూరల్ ఇండియా సోషల్ హెల్త్ ఇంప్రూవ్‌మెంట్) పేరుతో అమెరికాలో 66 మందితో బృందాన్ని ఏర్పాటు చేసుకుని గ్రామాల్లో సామాజికంగా, విద్యాపరంగా ఆరోగ్యపరంగా అవగాహన కలిగిస్తూ ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా చిలకలూరిపేట మండలం మురికిపూడి, బాపట్ల జిల్లా బల్లికురవ మండలం వేమవరం గ్రామాల్లో కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సేవలపై వారి మాటల్లో...

అందరూ ఆరోగ్యంగా ఉండేలా అవగాహన




రిషీ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అందరూ ఆరోగ్యంగా ఉండేలా మావంతు బాధ్యతగా అవగాహన కల్పిస్తున్నాం. ఎక్కువగా గ్రామాల్లో మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులు పెరగకుండా నివారించుకోవడం, సురక్షితమైన తాగునీరు ఇలా ఆరోగ్యానికి సంబంధించి అన్ని విషయాలు వివరిస్తున్నాం. అవసరమైన చోట వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం.– సుమతి

నిరంతరం సేవలందించేలా కృషి



గ్రామీణ ప్రాంతాల్లో రిషీ సంస్థ ద్వారా నిరంతరం సేవలందించేందుకు కృషి చేస్తున్నాం. అమెరికాలోని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో మా బృంద సభ్యులు విద్య అభ్యసిస్తున్నారు. స్వగ్రామం విజయవాడ అయినా అమెరికాలో స్థిరపడ్డాం. మొత్తం 7 ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుని రిషీ సంస్థ ద్వారా పని చేస్తున్నాం. అక్కడ కంపెనీల నుంచి వచ్చే విరాళాలతో ఇక్కడకు వచ్చి కార్యక్రమాలు చేపడుతున్నాం. వాటిని నిరంతరం కొనసాగించేందుకు విజయవాడ సిద్ధార్థ కళాశాల, కాటూరి వైద్య కళాశాల విద్యార్థులను భాగస్వామ్యులను చేస్తున్నాం. ప్రతి విద్యార్థి వినూత్న ఆలోచనలతో ముందుకు సాగడం, బాలికలు ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవడం, ఆరోగ్యంగా ఉండటం ఇలా అన్ని అంశాలను పాఠశాలల్లో తిరుగుతూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం.
– వైష్ణవి, రిషీ సంస్థ సభ్యురాలు

సాంకేతికపై పూర్తి అవగాహన



ప్రతి పాఠశాలలో విద్యార్థులకు 20 ల్యాప్‌ట్యాప్‌లు అందిస్తున్నాం. వాటి ద్వారా విద్యార్థులందరికీ సాంకేతికతపై అవగాహన కలిగిస్తున్నాం. సమస్యలపై మోడల్స్ తయారు చేయించి వారి సమస్యలకు పరిష్కారం సూచిస్తున్నాం. భవిష్యత్తులో ఉన్నత విద్య అందుకోవాలంటే ఎలా సిద్ధం కావాలనే అంశాలను కూడా అవగాహన పరుస్తున్నాం. – వినూత్న

అలరించిన శాకంబరి అలంకారం

వినుకొండ : దసరా శరన్నవ రాత్రుల్లో భాగంగా శనివారం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శాకంబరి అలంకారం చేశారు. భక్తులు పూజలు చేశారు.

ఆశ చూపి.. రూ.కోట్లు దోచుకుని

కొనసాగుతున్న ఐసీఐసీఐ బ్యాంకు బాధితుల వివరాల నమోదు


బ్యాంకు వద్ద బాధితుల నుంచి వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పట్టణంలోని ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఐసీఐసీఐ బ్యాంకులో రూ.66 లక్షలు ఆన్‌లైన్ ద్వారా శాశ్వత డిపాజిట్ చేశాడు. సీనియర్ సిటిజన్లకు 8 శాతం మించి బ్యాంకు ఎట్టి పరిస్థితుల్లోనూ వడ్డీ ఇవ్వదు కానీ.. గత మేనేజర్ నరేష్ వారికి ఆశ చూపి ఓడీల ద్వారా బ్యాంకుకు కాకుండా తన సొంత ఖాతాకు నగదు తరలించి బ్యాంకు వేసినట్లుగా ప్రతి నెలా వడ్డీ రూ.1.10 చొప్పున వేసేవాడు. బ్యాంకులో నమ్మకంగా రూపాయికి పైగా వడ్డీ వస్తుందనే ఆశ ఎంతోమంది ఖాతాదారులు డిపాజిట్ చేసేలా నరేష్ చక్రం తిప్పాడు. దీనికి గోల్డ్ అప్రైజర్ హరీష్ సహకరించాడు. చిలకలూరిపేట సమీపంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ 239 గ్రాముల బంగారం బ్యాంకులో భద్రంగా ఉంటుందని లాకర్‌లో పెట్టేందుకు వచ్చింది. గోల్డ్ అప్రైజర్ ఆమెకు లాకర్ లాంటి ఓ పెట్టెను ఇచ్చి అందులో పెట్టమన్నాడు. లాకర్ అంటే తెలియని ఆమె అందులో బంగారం పెట్టి పెట్టె ఇచ్చేసింది. ఇప్పుడు వచ్చి చూస్తే అసలు ఆమె పేరుతో లాకర్ లేదని, బంగారం కనిపించడం లేదని బ్యాంకు అధికారులు చెప్పడంతో హతాశురాలైంది. ఇలా ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా సుమారు 60 నుంచి 90 మంది ఖాతాదారుల నుంచి రూ.కోట్ల నగదు, బంగారం నరేష్‌తో పాటు హరీష్ కలిసి దోచేశారు. కొంతమంది అత్యాశకు పోయి వడ్డీ కోసం బ్యాంకుపై నమ్మకంతో ఎఫ్‌డీలు చేసి మొత్తం పోగొట్టుకున్నారు. రెండు రోజులుగా బ్యాంకు ఉన్నతాధికారులు నగదు, బంగారం కోల్పోయిన ఖాతాదారుల నుంచి అన్ని వివరాలు నమోదు చేసుకుని వారికి బ్యాంకు భరోసా ఉంటుందని పత్రం కూడా అందజేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే బాధితుల నుంచి తీసుకున్న వివరాలను బ్యాంకు పరిశోధన బృందం జరిగిన మోసంపై పరిశీలన చేస్తోంది.

ముఠాగా ఏర్పడి.. బ్యాంకును అడ్డు పెట్టుకుని

గత బ్యాంకు మేనేజర్ నరేష్, గోల్డ్ అప్రైజర్ హరీష్ మరికొంత మందిని ముఠాగా ఏర్పాటు చేసుకుని బ్యాంకును అడ్డు పెట్టుకుని పెద్దఎత్తున దోపిడీకి పాల్పడ్డారు. బ్యాంకే వడ్డీ ఇస్తుందని ఆశ చూపి దానికి ప్రైవేటుగా కొంత మందిని ఏర్పాటు చేసుకుని ఆన్‌లైన్ ద్వారా వడ్డీలు పంపేవారు. వడ్డీకి ఆశపడిన పట్టణంలో చాలామంది ప్రముఖులు నరేష్ వేరే బ్రాంచికి బదిలీ అయినా అక్కడి వెళ్లి రూ.కోట్లలో నగదు డిపాజిట్ల రూపంలో చెల్లించినట్లు సమాచారం. ప్రస్తుతం నరేష్ అజ్ఞాతంలోకి వెళ్లాడు. గోల్డ్ అప్రైజర్ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

ఈ పంట నమోదు వివరాలు పక్కాగా ఉండాలి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే : ప్రతి రైతు పొలానికి సంబంధించి ఈ పంట నమోదు వివరాలు సక్రమంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి మురళీ అన్నారు. శనివారం మండలంలోని జొన్నలగడ్డ, కేసానుపల్లిలో ఆయన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈ- పంట నమోదు రికార్డులు తనిఖీ చేసి అనంతరం జొన్నలగడ్డలో పత్తి పొలాలు పరిశీలించారు. ఏ పొలంలో ఏయే పంటలు వేశారు, ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు అడిగి తెలుసుకున్నారు. ఈ పంట నమోదులో తప్పులుంటే 7 లోపు సరి చేసుకోవాలని కోరారు. ఏడీఏ మస్తానమ్మ, ఏవో నరేంద్రబాబు, ఏఈవో బ్రహ్మయ్య, వీపీఏలు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 123, రిటైల్ ధర - 145, చికెన్ విత్‌స్కిన్ - 210, చికెన్ స్కిన్‌లెస్ - 239.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 138, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 535 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.84/-.